RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
తెలంగాణ తల్లి
తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:48 THURSDAY,JULY 16,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :48 గురువారం, జూలై 16, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తల్లడిల్లుతున్న రైతన్న ట్రాక్టర్ తో నీళ్లు

### వర్షాలు ముఖం చాటేయడంతో తీవ్ర ఇబ్బందుల్లో రైతన్నలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: నారును బతికించుకునేందుకు ఓ రైతు ఆరాటం ఆకాశం వైపు చూస్తే నిప్పులు కురిసే ఎండ.. నేల వైపు చూస్తే నెర్రెలు బారిన భూమి. ముసురు పట్టి మురిపించాల్సిన వానదేవుడు ముఖం చాటేయడంతో.. చేతికొచ్చిన నారుమడి కళ్ల ముందే ఎండిపోతుంటే ఆ రైతు గుండె చెరువవుతోంది. ఎలాగైనా ఆ పచ్చటి నారును బతికించుకోవాలని, అప్పు తెచ్చైనా నీటి వాహనాలతో నీళ్లు పోసి ప్రాణం పోస్తున్న ఓ సామాన్య రైతు దీనగాథ ఇది. నేటి గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న కరువు ఛాయలకు, రైతన్న పడుతున్న అగచాట్లకు ఈ దృశ్యం ఒక సజీవ సాక్ష్యం. మిగతా2లో




## హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో నయా జోష్..రిజిస్ట్రేషన్ల జోరు.. కొత్త వెంచర్ల హవా!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, ఐటీ పెట్టుబడులు, డేటా సెంటర్ల విస్తరణ, మెట్రో అభివృద్ధి, నగర విస్తరణతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరోసారి వేగంగా దూసుకెళ్తోంది. పెట్టుబడిదారులకు ఆకర్షణీయ గమ్యంగా మారుతున్న నగరంలో భవిష్యత్తులో ఆస్తుల విలువలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారుహైదరాబాద్, ప్రత్యేక ప్రతినిధి: దేశంలోని ప్రధాన రియల్ ఎస్టేట్ మార్కెట్లలో హైదరాబాద్ మరోసారి పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఒకవైపు భారీ ప్రభుత్వ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, మరోవైపు ఐటీ, డేటా సెంటర్లు, గ్లోబల్ కంపెనీల పెట్టుబడులు, నగర విస్తరణ, మెరుగైన రోడ్డు నెట్‌వర్క్, మెట్రో విస్తరణ వంటి అంశాలు కలిసి నగర రియల్ ఎస్టేట్ రంగానికి కొత్త ఊపును తీసుకొస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు మిగతా12లో


### పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి

## తొందర్లోనే శుభవార్త

- 90 టీఎంసీల నీటి వినియోగానికి అనుమతులు సాధిస్తామని వెల్లడి
- మహబూబ్‌నగర్‌లో అమర రాజా తయారీ యూనిట్‌ను ప్రారంభించిన రేవంత్

2





- పరిశ్రమల్లో స్థానికులకే అత్యధిక ఉద్యోగాలు ఇవ్వాలని సూచన
- పాలమూరును ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతామని హామీ



### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే తెలంగాణ భవిష్యత్ నిర్మాణ శిల్పులు

-ఆగస్టు 15 నాటికి 27.50 లక్షల మంది విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్లు



## ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి అమెజాన్ డేటా సెంటర్ మైలురాయి

- ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు రేవంత్ శంకుస్థాపన
- 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న సీఎం

2

## 50 నామినేటెడ్ పదవులు ఈ నెలలోనే భర్తీ



- మంచి పనితీరు కనబరిచిన వారిని రెన్యువల్ చేస్తామన్న మహేశ్ గౌడ్
- పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్ తో చర్చించామని వెల్లడి

2



### మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో

## మంత్రి సీతక్క కీలక సమీక్ష

తెలంగాణ పత్రిక: మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సీతక్క బుధవారం సచివాలయంలో కీలక సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై సమావేశంలో చర్చించారు. ఈసందర్భంగా మిగతా2లో

## తెలంగాణలో 'సర్' గడువు పొడిగింపు




తెలంగాణ పత్రిక: తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) గడువును కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) పొడిగించింది. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం బుధవారం సవరించింది. దీంతో ఇంటింటి సర్వేకు ఆగస్టు 3 వరకు గడువు పొడిగించినట్లు అయింది. ఆగస్టు 10న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేయనుంది. మిగతా2లో

### అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్‌కు

## కేబినెట్ ర్యాంక్



- ప్రభుత్వ విప్‌లుగా ఉన్న ఇద్దరు ఎమ్మెల్సీలకు మంత్రి హోదా
- మంత్రి హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

తెలంగాణ పత్రిక: తెలంగాణలోని ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్సీలకు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ హోదా కల్పించింది. ప్రస్తుతం ప్రభుత్వ విప్‌లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న అద్దంకి దయాకర్, డాక్టర్ బల్మూరి వెంకట్ మిగతా2లో



## హుస్సేన్ సాగర్ సమీపంలో భారీ ప్రాజెక్టు..

### ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు హైకోర్టులో ఊరట

- ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తెలంగాణ హైకోర్టులో అనుకూల తీర్పు
- చట్టపరమైన వివాదాలతో ఆలస్యమైన పనులు వేగవంతమయ్యే అవకాశం

తెలంగాణ పత్రిక :తెలంగాణలోని మౌలిక సదుపాయాల రంగంలో కీలకమైన ఓ ప్రాజెక్టుకు సంబంధించి ముఖ్యమైన పరిణామం చోటుచేసుకుంది. 2లో

## డ్రగ్స్‌ను అరికట్టేందుకు విద్యాసంస్థల్లో ప్రత్యేక నిఘా.. డీజీపీ ఆదేశాలు

2

### కేంద్రమంత్రి కుమార స్వామితో

## కీలక భేటీ

ఆదిలాబాద్ సీసీఐ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై కేంద్రమంత్రితో కేటీఆర్ భేటీ -కేంద్ర, రాష్ట్రాలు చెరో రూ.250 కోట్లు ఇస్తే ప్లాంట్ ప్రారంభించవచ్చని ప్రతిపాదన -ప్లాంట్ తెరిస్తే 6,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుందని వివరణ

# తల్లడిల్లుతున్న రైతన్న ట్రాక్టర్ తో నీళ్లు

**కళ్లముందే ఎండిపోతుంటే చూడలేక**

సాధారణంగా ఈపాటికే వానలు పడి, వాగులు వంకలు పారి, పచ్చని నారుమళ్లతో పొలాలు కళకళలాడాలి. కానీ, ఈ ఏడాది ప్రకృతి కరుణించలేదు. వర్షాలు లేక బావులు, గొట్టపు బావులు అడుగంటాయి. విత్తనాలు చల్లి, ఎంతో ఆశతో పెంచుకున్న నారుమడి ఎండ తీవ్రతకు మాడిపోతుంటే.. ఆ వేదనను తట్టుకోలేకపోయాడు ఆ అన్నదాత. వివరకు చేసేది లేక, అప్పోసప్పో చేసి బయటి నీటి వాహనాలను ఆశ్రయించాడు. ఎండనక, రేయనక నీటి వాహనం ద్వారా నీటిని తెప్పించి, గొట్టాల ద్వారా ఒక్కో చుక్కను నారుమడికి అందిస్తూ.. తన పంటను, తన నూరేళ్ల ఆశలను బతికించుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఏటా ఈ సమయానికి నాట్లు పడేవి. ఈసారి వానల జాడే లేదు. బావుల్లో నీళ్లు రావు. చేతిలో చిల్లిగవ్వ లేదు కానీ.. కంటిపాపలా పెంచుకున్న నారుమడి ఎండిపోతుంటే చూస్తూ తట్టుకోలేకపోయా. అందుకే అప్పు చేసి నీటి వాహనం ద్వారా నీళ్లు తెప్పించి పోస్తున్నా. ఈ వానదేవుడు ఇంకెన్నాళ్లు మమ్మల్ని ఇలా ఏడిపిస్తాడో అని పొలంలో కన్నీరు మున్నీరవుతున్న ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

**పెరిగిన వ్యవసాయ ఖర్చు**

ఉచితంగా అందాల్సిన వర్షపు నీరు లేకపోవడంతో.. కేవలం నారుమడిని కాపాడుకోవడానికే వేలాది రూపాయలు పెట్టి నీటి వాహనాలను కొనాల్సి వస్తోంది. కేవలం నారుమడికే ఇంత ఖర్చవుతుంటే, ఇక ముందుముందు నాట్లు వేసి పంటను ఎలా పండించాలో తెలియక రైతాంగం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే తెలంగాణ భవిష్యత్ నిర్మాణ శిల్పులు

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులే రేపటి తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. "పలుగు,పార పట్టిన చేతులే కలాలు పట్టి తెలంగాణ రాత మార్చాలి" అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.వనపర్తి జిల్లా కొత్తకోటలో నూతనంగా నిర్మించిన బాలికల ఉన్నత పాఠశాల భవనాన్ని బుధవారం ముఖ్యమంత్రి ప్రారంభించారు.అనంతరం విద్యార్థినులతో ముచ్చటించి ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు.ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని 27.50 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.1,000 కోట్లకు పైగా వ్యయంతో తొమ్మిది రకాల వస్తువులతో కూడిన తెలంగాణ ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.కిట్ల నాణ్యతపై విద్యార్థులు వాట్సాప్ ద్వారా నేరుగా అభిప్రాయాలు తెలియజేసే విధంగా విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోందన్నారు. కేంద్ర విద్యాశాఖ ప్రకటించిన పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో తెలంగాణ 36వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరుకోవడం ఉపాధ్యాయుల కృషి ఫలితమని కొనియాడారు.అయితే మొదటి రెండు స్థానాల్లో నిలిచే వరకు కృషి కొనసాగించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రపంచ స్థాయి విద్యా విధానాలను అధ్యయనం చేసేందుకు ఇప్పటికే 50 మంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపామని,వచ్చే ఏడాది మరో 150 మందిని పంపనున్నట్లు చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల నుంచే డాక్టర్లు, ఇంజనీర్లు,లాయర్లు,శాస్త్రవేత్తలు ఎదగాలని, చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏటా రూ.1.08 లక్షలు ఖర్చు చేస్తోందని, విద్యార్థులు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# పాలమూరు -- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి తొందర్లోనే శుభవార్త

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి త్వరలోనే శుభవార్త వింటారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో 'అమర రాజా గ్రూప్' నెలకొల్పిన తయారీ యూనిట్‌ను ప్రారంభించిన సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 90 టీఎంసీల నీటిని వినియోగించుకునేలా కేంద్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఒప్పించి, అవసరమైన అనుమతులు సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని ప్రకటించారు. అదేవిధంగా, డిండి ప్రాజెక్టుకు 30 టీఎంసీల నీటి కేటాయింపులపై కూడా చర్చలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. కృష్ణా బేసిన్ పరిధిలోని డిండి, పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి తదితర ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను సస్యశ్యామలం చేసే బాధ్యతను తాను స్వీకరిస్తానని సీఎం హామీ ఇచ్చారు. అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నిలిపి, ఒక ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పరిశ్రమల స్థాపన కోసం భూములిచ్చిన రైతులకు తగిన న్యాయం జరగాలని, అలాగే స్థానిక యువతకే గరిష్ట స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించాలని యాజమాన్యానికి సూచించారు. అంతకుముందు, అమర రాజా గిగా కారిడార్‌లో ఏర్పాటు చేసిన 'కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్' తయారీ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. పర్యావరణ మార్పుల నేపథ్యంలో కాలుష్య నియంత్రణకు ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వినియోగం పెరగాల్సిన అవసరం ఉందని, ఈ తరుణంలో బ్యాటరీల తయారీ యూనిట్‌ను ఇక్కడ స్థాపించడం ముదావహమని పేర్కొన్నారు. స్థానిక యువతకు పెద్దపీట వేస్తూ ఉపాధి కల్పిస్తున్న అమర రాజా సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో 'తెలంగాణ రైజింగ్ 2047' ప్రణాళికను రూపొందించామని, పారిశ్రామిక విధానాల్లో మరిన్ని సంస్కరణలు తీసుకొచ్చామని సీఎం వివరించారు. అంతర్జాతీయ సంస్థలతో పోటీ పడుతూ అమరరాజా గ్రూప్ దేశానికి గర్వకారణంగా నిలుస్తోందని ఆయన ప్రశంసించారు.

# ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి అమెజాన్ డేటా సెంటర్ మైలురాయి

ఫ్యూచర్ సిటీని ప్రపంచంలోనే అత్యాధునిక నగరంగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటు ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, దీనివల్ల మరిన్ని పెట్టుబడులు, అంతర్జాతీయ పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చే అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్-500 కంపెనీలను ఆహ్వానిస్తున్నామని రేవంత్ తెలిపారు. గతేడాది నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌కు 108 దేశాల నుంచి పరిశ్రమలు పాల్గొన్నాయని గుర్తు చేశారు. 2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమన్నారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యంలో తెలంగాణ వాటా 10 శాతం ఉండేలా కృషి చేస్తామని అన్నారు. ఈ లక్ష్యాల సాధనకు భారీ పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు అవసరమని, అందుకే 'తెలంగాణ రైజింగ్' విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం మంత్రులు, అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు నగరంలోని పరిశ్రమలను దశలవారీగా తరలిస్తామని, మెట్రో విస్తరణ చేపడతామని సీఎం వెల్లడించారు. డీజిల్‌తో నడిచే ఆర్టీసీ బస్సులను నగరం వెలుపలికి తరలించి, వాటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగరంలో ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి జీరో ట్యాక్స్ విధించే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. మూసీ నదిని పూర్తిగా ప్రక్షాళన చేసి కాలుష్య రహితంగా మారుస్తామని, మెట్రో విస్తరణ, మూసీ పునరుద్ధరణ, పరిశ్రమల తరలింపుతో కూడిన ప్రాంతాన్ని 'కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)'గా అభివృద్ధి చేస్తామని వివరించారు. ఈ ప్రాంతాన్ని భవిష్యత్తులో సేవల రంగానికి అనుగుణంగా పునర్నిర్మిస్తామని చెప్పారు. అలాగే ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు 10 కిలోమీటర్ల పరిధిని తయారీ పరిశ్రమల (మ్యానుఫ్యాక్చరింగ్) జోన్‌గా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములు ఇచ్చిన రైతుల సేవలను ప్రభుత్వం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని రేవంత్ అన్నారు. వారికి ఎలాంటి నష్టం జరగకుండా తగిన పరిహారం అందించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

# డ్రగ్స్‌ను అరికట్టేందుకు విద్యాసంస్థల్లో ప్రత్యేక నిఘా.. డీజీపీ ఆదేశాలు

విద్యాసంస్థల్లో డ్రగ్స్‌పై జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాలని ఈగల్ విభాగంలోని అధికారులకు తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ స్పష్టం చేశారు. డ్రగ్స్ నిరోధించడంపై బుధవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో ఈగల్ అధికారులతో సి.వి. ఆనంద్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో 'యాంటీ డ్రగ్స్ అండ్ సేఫ్టీ కమిటీలు' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి విద్యాసంస్థలో క్యాంపస్ సేఫ్టీ కో ఆర్డినేటర్ నియామకం తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అవసరమైతే గుర్తింపును రద్దు చేసేందుకు సిఫార్సు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతతోపాటు డ్రగ్స్ నివారణ చర్యలపై సేఫ్టీ కమిటీలు ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. డ్రగ్స్ నియంత్రణలో పోలీసు, విద్య, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను డీజీపీ సి.వి. ఆనంద్ ఆదేశించారు. విద్యార్థులకు సైకాలజిస్టులు, కౌన్సెలర్ల సేవలను అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. అలాగే తల్లిదండ్రుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. పోలీసు, విద్య, ఆరోగ్య శాఖల సమన్వయంతో డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యమన్న తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ తెలిపారు. డ్రగ్స్ రహిత విద్యాసంస్థల కోసం త్వరలోనే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపీ) విడుదల చేయనున్నారు. ప్రభుత్వానికి తుది ప్రతిపాదనలు సమర్పించే ముందు మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించాలని ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఐజీ పద్మజా రెడ్డి, ఎస్పీ గిరిధర్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సీతక్క కీలక సమీక్ష

మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సీతక్క బుధవారం సచివాలయంలో కీలక సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో గుడ్లు, పప్పు సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. టేక్ హోమ్ రేషన్ పంపిణీలో వేగం పెంచాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, 3 నుంచి 6 ఏళ్ల చిన్నారుల హాజరును పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. పలు పథకాల కింద బడ్జెట్ విడుదల, వ్యయంపై జిల్లాల వారీగా పనితీరును పరిశీలించారు. అంగన్వాడీ 'తొలిమెట్టు' కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

## తెలంగాణలో 'సర్' గడువు పొడిగింపు

ఆగస్టు 10న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల చేయనుంది. సెప్టెంబర్ 9 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనుంది. అక్టోబర్ 8వ తేదీ వరకు అభ్యంతరాలను పరిష్కారించనుంది. అక్టోబర్ 12న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనుంది. సర్ గడువును పొడిగించాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. దీంతో సర్ షెడ్యూల్‌ను సీఈసీ సవరించింది. దీనిని అధికారులతోపాటు రాజకీయ పార్టీలకు తెలియజేయాలని జారీ చేసిన ఆదేశాల్లో సీఈసీ స్పష్టం చేసింది.

## హుస్సేన్ సాగర్ సమీపంలో భారీ ప్రాజెక్టు..

తెలంగాణలోని మౌలిక సదుపాయాల రంగంలో కీలకమైన ఓ ప్రాజెక్టుకు సంబంధించి ముఖ్యమైన పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్ హుస్సేన్ సాగర్ ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) పరిధిలోని నిర్మాణాలకు సంబంధించి ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సదరు నిర్మాణ సంస్థపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశించింది. సోమాజిగూడ నెక్లెస్ రోడ్డు సమీపంలో ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ ఒక భారీ బహుళ అంతస్తుల భవన నిర్మాణాన్ని చేపట్టింది. అయితే, ఈ నిర్మాణం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందంటూ జీహెచ్‌ఎంసీ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ సదరు సంస్థ హైకోర్టును ఆశ్రయించింది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, తదుపరి ఆదేశాలు వెలువడే వరకు సదరు నిర్మాణ ప్రాజెక్టు విషయంలో యథాతథస్థితిని కొనసాగించాలని స్పష్టం చేసింది. భవన నిర్మాణంపై ఎటువంటి బలవంతపు చర్యలు చేపట్టవద్దని ఆదేశించింది. అలాగే, ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని జీహెచ్‌ఎంసీ తరఫు న్యాయవాదికి ధర్మాసనం సూచించింది. జీహెచ్‌ఎంసీ చట్టం సెక్షన్ 450 కింద ప్రాజెక్టుకు మంజూరు చేసిన భవన నిర్మాణ అనుమతులను ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలంటూ జూలై 7న జీహెచ్‌ఎంసీ షోకాజ్ నోటీసు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ హైకోర్టును ఆశ్రయించగా, విచారణ చేపట్టిన ధర్మాసనం సదరు సంస్థకు అనుకూలంగా తాత్కాలిక ఆదేశాలు జారీ చేసింది.

## 50 నామినేటెడ్ పదవులు ఈ నెలలోనే భర్తీ

రాష్ట్రంలో 50 నామినేటెడ్ పదవులను ఈ నెలలోనే భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ప్రస్తుతం మంచి పనితీరు కనబరిచిన వారిని రెన్యువల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్పే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్‌తో చర్చించామని తెలిపారు. రెండు రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అవుతామన్నారు. మండల కమిటీలలో డీసీసీల రిపోర్ట్ ఫైనల్ అని స్పష్టం చేశారు. ఎంపీ రేణుకా చౌదరితో కూడా మాట్లాడనని మహేశ్ తెలిపారు. ఖమ్మంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లుగా రేణుక తనతో చెప్పారని అన్నారు. కానీ ఆ వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేశారు అని తెలిపారు. కూనంనేనితో తమకెలాంటి విభేదాలూ లేవన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకోవాలని చెప్పారు. ప్రతి చిన్న విషయానికి గాంధీభవన్ కు రావటం మానుకోవాలని క్యాడర్‌కు సూచించారు.

## అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్‌కు కేబినెట్ ర్యాంక్

తెలంగాణలోని ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్సీలకు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ హోదా కల్పించింది. ప్రస్తుతం ప్రభుత్వ విప్‌లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న అద్దంకి దయాకర్, డాక్టర్ బల్మూరి వెంకట్ నర్సింగరావులకు ఈ హోదాను కల్పిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. వీరికి నిబంధనల ప్రకారం ప్రోటోకాల్ సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖలను ప్రభుత్వం ఆదేశించింది. పార్టీకి వారు చేసిన సేవలను గుర్తించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. అద్దంకి దయాకర్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడమే కాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందారు. ఇక విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి వచ్చిన బల్మూరి వెంకట్, గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన పలు పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ ఆయన పలుమార్లు జైలుకు కూడా వెళ్లారు. కాగా, ఈ నియామకాలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వు (జీవో) ఏప్రిల్ నెలలోనే అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పేరుతో సిద్ధమైనప్పటికీ, ప్రభుత్వం దీనిని తాజాగా విడుదల చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం, వారి ఎమ్మెల్సీ పదవీకాలం ముగిసేంత వరకు ఈ మంత్రి హోదా వర్తిస్తుంది.

## కేంద్రమంత్రి కుమారస్వామితో కేటీఆర్ భేటీ..

తెలంగాణలోని ఆదిలాబాద్‌లో గత కొన్నేళ్లుగా మూతపడి ఉన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కర్మాగారాన్ని తక్షణమే పునరుద్ధరించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమైన ఆయన, ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. కేటీఆర్‌తో పాటు సీసీఐ సాధన సమితి ప్రతినిధులు, రైతులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జోగు రామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తదితరులతో కూడిన ప్రతినిధి బృందం కేంద్రమంత్రిని కలిసింది. ఈ ప్లాంట్ పునరుద్ధరణ ద్వారా వెనుకబడిన ఆదిలాబాద్ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, తద్వారా ఈ ప్రాంత పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని కేటీఆర్ వివరించారు. దాదాపు 2,300 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ప్లాంట్‌కు ఏటా 4 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉందని, సుమారు 100 ఏళ్లకు సరిపడా సున్నపురాయి నిల్వలు అక్కడ ఉన్నాయని కేటీఆర్ గుర్తుచేశారు. ఇంతటి విలువైన ప్రభుత్వ ఆస్తి నిరుపయోగంగా మారి తుప్పు పట్టకుండా కాపాడాలని ఆయన కోరారు. సుమారు రూ.2,000 కోట్ల పెట్టుబడితో అక్కడ అత్యాధునిక ప్లాంట్‌ను ఏర్పాటు చేయవచ్చని ప్రతిపాదించారు.

# ఎస్ఐ, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-జూలై 19న పోలీస్ యువశక్తి ఉచిత శిక్షణ ఎంపిక ప్రక్రియ**
**-పెద్దపల్లి జిల్లా అభ్యర్థులకు మాత్రమే అవకాశం**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి జూలై-15 ( తెలంగాణ పత్రిక )



ఎస్ఐ, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక పరీక్షలకు సిద్ధమవుతున్న పెద్దపల్లి జిల్లా యువతకు నిర్వహించనున్న "పోలీస్ యువశక్తి" ఉచిత శిక్షణ ఎంపిక కార్యక్రమం పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పోలీస్ ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్న పెద్దపల్లి జిల్లా యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులకు నాణ్యమైన ఉచిత శిక్షణ అందించడం ద్వారా రాష్ట్ర పోలీస్ నియామకాల్లో జిల్లా నుంచి అధిక సంఖ్యలో అభ్యర్థులు విజయాలు సాధించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉచిత శిక్షణ కోసం అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను జూలై 19 (ఆదివారం) ఉదయం 6 గంటలకు గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (సీఈఆర్ క్లబ్)లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముందుగా ఫిజికల్ టెస్ట్, అనంతరం రాత పరీక్ష నిర్వహించి అర్హులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.పురుష అభ్యర్థులకు 1,600 మీటర్ల పరుగు, మహిళా అభ్యర్థులకు 800 మీటర్ల పరుగు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఉచిత కోచింగ్, స్టడీ మెటీరియల్, ఫిజికల్ ట్రైనింగ్ తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.ఈ అవకాశం పెద్దపల్లి జిల్లా అభ్యర్థులకు మాత్రమే అందుబాటులో ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు జూలై 17, 2026లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.మరిన్ని వివరాలకు 8333044460, 9949725997, 8106807784, 9573688952 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఓటరు ఎన్యుమరేషన్ మీ సేవ కేంద్రాల్లో ఉచితంగా నమోదు చేయవచ్చు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 15 ( తెలంగాణ పత్రిక )



భారత ఎన్నికల సంఘం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఓటరు ఎన్యుమరేషన్ ఆన్లైన్ ప్రక్రియను మీ సేవ కేంద్రాల్లో ఉచితంగా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజల సౌకర్యార్థం మీ సేవ కేంద్రాల్లో ఓటరు ఎన్యుమరేషన్ ఆన్లైన్ ప్రక్రియను పూర్తిగా ఉచితంగా చేసే ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సేవకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇంటర్నెట్ సౌకర్యం లేని వారు లేదా స్వయంగా దరఖాస్తు చేయలేని వారు తమ సమీపంలోని మీ సేవ కేంద్రం లేదా బూత్ లెవల్ ఆఫీసర్ (సహాయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్యుమరేషన్ సమర్పించుకోవచ్చని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఓటర్లు ద్వారా కూడా ఇంటి నుంచే స్వయంగా ఎన్యుమరేషన్ సమర్పించుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం పోర్టల్‌లో మొబైల్ నంబర్ లేదా ఈ పిక్ నంబర్‌తో లాగిన్ అయి, ఎంపికను ఎంచుకుని, రాష్ట్రం, ఓటరు వివరాలు నమోదు చేయాలని సూచించారు.అనంతరం 2002 ప్రత్యేక ఓటరు జాబితా సర్ కు సంబంధించిన వివరాలను నమోదు చేయాలని తెలిపారు. 2002 ఓటరు జాబితాలో పేరు ఉన్న వారు తమ అసెంబ్లీ నియోజకవర్గం (ఏసీ ), పార్ట్ నంబర్, సీరియల్ నంబర్ వివరాలను నమోదు చేయాలని, ఒకవేళ 2002లో ఓటరుగా లేకపోతే పోర్టల్‌లోని సదుపాయం ద్వారా తల్లిదండ్రులు లేదా అర్హత కలిగిన సమీప బంధువుల 2002 సర్ వివరాలను గుర్తించి నమోదు చేయవచ్చని వివరించారు.వ్యక్తిగత వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా, మొబైల్ నంబర్ తదితర సమాచారాన్ని జాగ్రత్తగా పరిశీలించి అవసరమైతే సవరించాలని, అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేసి వివరాలను మరోసారి ధృవీకరించిన అనంతరం ఆన్లైన్లో సమర్పించాలని తెలిపారు. ఆన్లైన్లో ప్రక్రియ పూర్తయిన వెంటనే అక్నాలెడ్జిమెంట్ / రిఫరెన్స్ నెంబర్ ను డౌన్‌లోడ్ చేసుకుని లేదా స్క్రీన్‌షాట్ రూపంలో భద్రపరచుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి అర్హ ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా ఎన్యుమరేషన్ ఆన్లైన్ లో సమర్పించాలని కోరారు. సందేహాలు ఉన్న వారు సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ , ఎన్నికల అధికారులను లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# భూ రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి







**-ప్రతి సర్వే నంబర్‌ను వరుస క్రమంలో ఖచ్చితంగా నమోదు చేయాలి**
**-ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు అందేలా ప్రత్యేక దృష్టి సారించాలి**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి జూలై-15 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో చేపట్టిన భూ రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.బుధవారం పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్), మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా బోధన, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, భూ రీ-సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తతో పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి సర్వే నంబర్‌ను వరుస క్రమంలో ఖచ్చితంగా నమోదు చేయాలని, రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి పరిశీలన నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా భూ రీ-సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం నిట్టూరు గ్రామంలోని పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలుపై ఆరా తీశారు. ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు తప్పనిసరిగా అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు అన్ని సబ్జెక్టులపై మంచి అవగాహన కల్పించాలని, విద్యా ప్రణాళిక ప్రకారం సిలబస్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు.మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రీ-ప్రైమరీ తరగతుల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి చదవగలిగే స్థాయికి చేరుకునేలా కృషి చేయాలని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు బోధన అందించాలని సూచించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లలో ఎల్లప్పుడూ నీటి సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పర్యటనలో ఏడీ సర్వే సోమేశ్వర్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీల రాజకీయ సాధికారతకు కృషి చేయాలి: ఎన్వీఎస్ ప్రభాకర్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 15:



ఓబీసీ వర్గాలు రాజకీయంగా మరింత బలోపేతం కావడానికి సమర్థవంతమైన నాయకత్వాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జేకే శేఖర్ యాదవ్ ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీలు రాజకీయంగా మరింత ముందుకు రావాలని, వారి నుంచి సమర్థులైన నాయకత్వం వెలుగులోకి రావడానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. జేకే శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్వీఎస్ ప్రభాకర్ వంటి సీనియర్ నాయకుల సలహాలు, సూచనలను తీసుకుంటూ పార్టీ అభివృద్ధికి, ఓబీసీల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, మహిళా మోర్చా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ పోడు భూముల లో ట్రెంచ్ పనులు ఆపాలి

**-ఫారెస్ట్ అధికారులు చేతనైతే గిరిజనేతరులు పోడు లాక్కొండి.**
**-ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడుందెబ్బ )**
**-జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు.**



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 15

బుధవారం సమావేశం లో జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు ట్రెంచ్ పనులు నిలిపివేయాలి అన్నారు.అటవీ హక్కుల చట్టం 2006 కు ముందు నుండి ఎన్నో ఏళ్లుగా పోడు భూములు సాగు చేస్తున్న అందులో కొన్ని భూములకు పట్టాలు ఇచ్చి మిగిలిన భూములకు పట్టాలు రాలేదన అన్నారు అలాంటి భూములను నేడు పట్టాలు లేవు అనే సాకుతో సాగులో ఉన్న పోడు భూముల ను లాక్కోవటం ఫారెస్ట్ అధికారులకు తగదన్నారు.మీకు చేతనైతే గిరిజనేతరులు అక్రమంగా ఎటు వంటి హక్కులు లేకున్న ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టాల కు విరుధంగా పోడు సాగుచేస్తున్నారని వారి భూముల్లో ట్రెంచ్ పనులు చేపట్టాలని, జిల్లా లో ఎన్ని వేల ఎకరాలు గిరిజనేతరుల చేతిలో ఉన్నవి అనేది లెక్క తేల్చాలని అలాంటి గిరిజనేతరుల భూములు లాక్కుని భూమి లేని నిరుపేద ఆదివాసీలకు పంపిణీ చేయాలని అటవీ శాఖ అధికారుల ను, రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో కురసం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సౌండ్ మైక్ సెట్ అందజేత



తానూర్:జూలై15:(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ రాజు, 16 వేల 500 రూపాయలు విలువచేసే సౌండ్ మైక్ సెట్ ను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ నరేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో దాతల సహకారం ఎంతో అభినందనీయమన్నారు. డాక్టర్ రాజు అందజేసిన మైక్ సెట్ పాఠశాల సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రార్థన సభల నిర్వహణకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. డాక్టర్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ రాజును సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, గంగా చరణ్, ఉపాధ్యాయులు గణేష్,రాములు, ఫరీదా, నాగలక్ష్మి, లక్ష్మి, విద్యార్థులు, ఆలయ కమిటీ అధ్యక్షులు డి.పోశెట్టి, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన కోసం గ్రామసభ

**-హాజరైన జిల్లా ఆర్డీవో శ్రీధర్ బాబు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 15



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో భూ భారతి చట్టం అమలులో భాగంగా శ్రీనివాసపురం రెవిన్యూ శివారు భూముల రీ సర్వే ప్రక్రియ కోసం గ్రామ సభ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్డీవో శ్రీధర్ బాబు ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ పి శ్రీనివాస్ సర్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్ వెంకట చారి తాహసిల్దార్ మారుతి రెడ్డి మండల సర్వేయర్ చంద్రమోహన్ హాజరు అయ్యారు ఈగ్రామ సభలో భూముల రీ సర్వే దాని ఆవశ్యకత గురించి రైతులకు వారు అవగాహన కల్పించారు ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి వార్డు సభ్యులు రెడ్డి మల్ల రాజనర్సు ఎగదండి స్వామి చిలుక ప్రశాంత్ గ్యార దేవరాజు దేవసాని కృష్ణ నరేష్ అక్కపెల్లి లత నేతి కుంట వరలక్ష్మి మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ మాజీ సర్పంచ్ అక్కపెల్లి బాలయ్య తోపాటు తాహసిల్దార్ గ్రామపంచాయతీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం





# ప్రగతి నగర్ లైన్ ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్‌కు ఆదేశాలు

**-అక్రమాలపై సమగ్ర విచారణ...!!**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 15:

నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్‌లో నీటి సరఫరా సమస్యలు, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో లైన్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్‌పై చర్యలు ప్రారంభమయ్యాయి. వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఆయనను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ, ఆరోపణలపై సమగ్ర విచారణ నిర్వహించి అక్రమాలు నిర్ధారణ అయితే కేసు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు జేఏసీ నాయకులు వెల్లడించారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్‌లో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మల్లేష్పై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ) కీలక నిర్ణయం తీసుకుంది. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, నీటి సరఫరాలో అవకతవకలు, ప్రజలను ఇబ్బందులకు గురిచేసినట్లు వచ్చిన ఆరోపణలపై ఆయనను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేసినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ప్రగతి నగర్‌లో నెలకొన్న తాగునీటి సమస్యలపై గత నెలలో స్థానిక జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మొత్తం 12 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని సంబంధిత జనరల్ మేనేజర్ (జీఎం)కు సమర్పించారు. ఆ వినతిపత్రంలో రెండో ప్రధాన డిమాండ్‌గా లైన్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్‌ను వెంటనే బదిలీ చేయాలని కోరారు. అయితే దీనిపై స్పందన లేకపోవడంతో పూర్తి ఆధారాలతో ఈ నెల జూలై 7, 2026 మరియు జూలై 10, 2026 తేదీల్లో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిను కలిసి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీ చేశారు. ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, అలాగే విచారణ పూర్తయ్యే వరకు లైన్ ఇన్‌స్పెక్టర్‌ను విధుల నుంచి సస్పెండ్ చేయాలని నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు లేఖ పంపినట్లు జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, "ప్రజలకు తాగునీరు అందించడం అధికారుల బాధ్యత. విధుల్లో నిర్లక్ష్యం, అక్రమాలకు పాల్పడి ప్రజలను ఇబ్బందులకు గురిచేసే అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించం. ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం" అని స్పష్టం చేశారు. ప్రగతి నగర్, బాచుపల్లి, నిజాంపేట్ ప్రాంతాల్లో భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తలెత్తినా, ప్రజల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.


HYDERABAD METROPOLITAN WATER SUPPLY AND SEWERAGE BOARD



# నంబర్ ప్లేట్లు లేని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నంబర్ ప్లేట్ల వాహనాలపై ప్రత్యేక డ్రైవ్







**-కొత్తగూడెం పట్టణంలో నంబర్ ప్లేట్ నిబంధనల ఉల్లంఘనులపై పోలీసుల ప్రత్యేక తనిఖీలు: 36 కేసులు నమోదు, రూ.7,510 జరిమానా విధింపు.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 15


రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు బుధవారం ఉదయం ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకున్న వాహనాలే లక్ష్యంగా ఈ డ్రైవ్ కొనసాగింది. ఈ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా నిబంధనలను ఉల్లంఘించిన మొత్తం 36 వాహనాలపై పోలీసులు కేసులు నమోదు చేసి, రూ. 7,510/- జరిమానా విధించి వసూలు చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, వాహన యజమానులు అందరూ తమ వాహనాలకు నిబంధనలకు అనుగుణంగా స్పష్టంగా కనిపించే నంబర్ ప్లేట్లను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నంబర్ ప్లేట్లను వక్రీకరించడం, అంకెలను మార్చడం లేదా స్పష్టంగా కనిపించకుండా చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దని, ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా వాహన యజమానులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను సక్రమంగా ఉంచుకోవడంతో పాటు, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. పట్టణంలో రోడ్డు భద్రతను పటిష్టం చేయడానికి ఇటువంటి డ్రైవ్ లు నిరంతరం చేపడుతామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో పేద కుటుంబానికి అండ

**-75 వేల ఎల్ఓసీ చెక్కు పంపిణీ**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 15:

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తోందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.75 వేల ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) చెక్కును లబ్ధిదారులకి అందజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని చింతల్‌లో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.75,000 విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) చెక్కును 126వ డివిజన్ మక్దూం నగర్‌కు చెందిన సాయిదా ఆరియానా, భర్త, సయ్యద్ అసదుల్లా కు మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యంత అవసరమైన సమయంలో అండగా నిలుస్తున్న సంక్షేమ పథకమని పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్సలు, ప్రమాదాలు, అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో చికిత్స ఖర్చులు భరించలేని కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందే ఆర్థిక సహాయం ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేయడం ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల బాధ్యత అని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చెక్కు అందుకున్న లబ్ధిదారురాలు సాయిదా ఆరియానా, ఆమె కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిన ఆర్థిక సహాయంపై ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 126వ డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, వేణు యాదవ్, మహమ్మద్ అజమ్, మెట్ల శ్రీను, నాని, దినేష్ సింగ్, అభిషేక్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# ఈనెల 17న నల్లగొండలో ఏఐకేఎస్ సన్నాహక సమావేశం



మిర్యాలగూడ ప్రతినిధి //జూలై 15:(తెలంగాణ పత్రిక):-

ఈ సంవత్సరం నవంబర్ 18నుండి 21వరకు నల్లగొండలో జరుగు 36వ జాతీయ మహాసభల గాను ఈనెల 17వ తేదీన ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశం నల్గొండ జిల్లా కేంద్రం ఏచూరి గార్డెన్ లో జరగనున్నట్లు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం నాడు స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాసభల్లో రైతులు దేశ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారానికి చేయాల్సిన ఉద్యమాలకు రూపకల్పన చేయనున్నట్లు ఆయన తెలిపారు. అఖిలభారత కిసాన్ సభ సమావేశాలు జయప్రదం చేయాలని అందుకు రైతులు పారిశ్రామికవేత్తలు సహకరించాలని వారు కోరారు. సన్నాహక సమావేశానికి ఏఐకేఎస్ అఖిలభారత ప్రధాన కార్యదర్శి వి జూ కృష్ణన్ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. వీరితోపాటుగా ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశాని కి వ్యవసాయ శాస్త్రవేత్తలుఅ దాస్ జనయ్య, హరి, బండి ప్రసాద్ రావు, హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లు గౌతమ్ రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ముత్యాల లక్ష్మీనారాయణ, చేనేత సంఘం రాష్ట్ర నాయకులు భావండ్ల పాండు, చెన్నబోయిన ఎంకన్న, జానీ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కిష్టయ్య

ముథోల్: 15జూలై(తెలంగాణ పత్రిక)



ముథోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గన్నోర మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాపేవార్ కిష్టయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్టీ కోసం ఆయన చేసిన సేవలను గుర్తించి మండల అధ్యక్షునిగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా మండల అధ్యక్షునిగా ఎన్నుకోబడిన సాపేవార్ కిష్టయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా పదవి దక్కడం గర్వకారణంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హుల పేదలకు అందేలా చూస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ముథోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకోవడంతో బుధవారం భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, పదాధికారులు,నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# పట్టణంలో ఎస్ఐఆర్ కార్యక్రమం పరిశీలించిన జీవన్ రెడ్డి



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 15

ఈ సందర్భంగా జీవన్ రెడ్డి ఆర్డిఓ,ఎంఆర్ఓతో ఫోన్లో మాట్లాడుతూ అర్బన్ లో చాలా వీక్ ఉంది.ప్రధానంగా అర్బన్ లో మోతె రోడ్ లో సొరాల, మొంఢి గట్ట వారియ , గోత్రాల కాలనీ, బుడగ జంగాల కాలనీ, గోవింద పల్లె ప్రాంతంలో వరంగల్ నర్సంపేట ప్రాంతం నుండి వచ్చి ఉపాధి కోసం స్థిరపడ్డ వారు ఉన్నారు.ఈ ప్రాంతంలో స్పెషల్ అటెన్షన్ ఇచ్చి వీరంతా కూడా ప్రొద్దున పనులకు పోయేవారే సాయంత్రం 5 గంటలకు అందుబాటులో ఉంటారు. అక్కడ బిఎల్ఓ లను సాయంత్రం అందుబాటులో ఉండాలా వని చేసేలా చూడాలి,అలా చేస్తే మ్యాపింగ్ అయ్యే అవకాశం వస్తుంది ఓటర్ దొరికే అవకాశం ఉంటుంది.ఎన్రోల్మెంట్ ఫామ్స్ అందరికీ సర్వే చేశాం అవి మ్యాపింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి. మీరు ఎంత బాధ్యతగా చేస్తున్నారో మేము పొలిటికల్ పార్టీ కూడా అంత బాధ్యత చేస్తున్నాం.ప్రతి చోట సర్పంచులు, కౌన్సిలర్స్ బిఆర్ఎస్ పార్టీ బిఎల్ఏ లు కూడా పని చేస్తున్నారు అని తెలిపారు.

# అర్హులైన ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తప్పిపోవద్దు

-ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్ఏలు అప్రమత్తంగా పనిచేయాలి
-కూకట్‌పల్లి ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి ఇన్‌చార్జి మాధవరం కృష్ణారావు
-మరబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో సమగ్ర సమీక్ష

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూలై 15,(తెలంగాణ పత్రిక)





అర్హత కలిగిన ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి మినహాయింపునకు గురికాకుండా క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి ఏజెంట్లు అప్రమత్తంగా పనిచేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మాధవరం కృష్ణారావు సూచించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్లలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు మరబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో బూత్ స్థాయి ఏజెంట్లు, ముఖ్య నాయకులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదివంటిదని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత బాధ్యతతో చేపట్టాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా బూత్ స్థాయి ఏజెంట్లు ఇంటింటికీ వెళ్లి వివరాలను పరిశీలించాలని సూచించారు. పేర్ల నమోదు, మార్పులు, సవరణల విషయంలో ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలన్నారు.

**క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన**

ఒక్క అర్హుడి పేరు కూడా ఓటరు జాబితా నుంచి తప్పిపోకుండా ప్రతి బూత్ పరిధిలో నిశితంగా పరిశీలించాలని మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయి ఏజెంట్లతో సమన్వయం చేసుకుంటూ ఓటరు జాబితాలను పరిశీలించాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కుకు అత్యంత ప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మాజీ కార్పొరేటర్ భోబ్బా నవతా రెడ్డి, విజయ్ రెడ్డి, నరేందర్ యాదవ్‌తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# వన మహోత్సవంపై అటవీశాఖ, వివిధ శాఖల అధికారులతో సమీక్ష

-మొక్కలు నాటేందుకు సిద్ధంగా పెట్టాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 15, తెలంగాణ పత్రిక



వర్షాలు కురిసిన తరువాతే మొక్కలు నాటేందుకు సిద్ధంగా పెట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో వివిధ శాఖల ఆద్వర్యంలో మొక్కలు నాటే లక్ష్యంపై జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, పలు శాఖలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వివిధ పథకాల కింద గతంలో నాటిన మొక్కలు ఎండిపోయిన, పెరగకపోయిన వాటిని అటవీశాఖ అధికారులు పరిశీలించాలని సూచించారు. వర్షాలు కురిసిన తరువాతే ఏర్పాట్లు చేసి.. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు.నీటి పారుదల శాఖ స్థలాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అటవీ ప్రాంతాలు, మున్సిపల్ డంపింగ్ యార్డులు, ఫారెస్ట్ అర్బన్ పార్క్, ఎక్సైజ్ శాఖ, నూతన రహదారుల వెంట మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వి సిద్ధంగా ఉంచాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో నర్సరీలు ఉండాలని స్పష్టం చేశారు. వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన మొక్కల లక్ష్యం మొత్తం 8,65,200 గా లక్ష్యాన్ని నిర్ణయించామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం. జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, జిల్లా ఎక్సైజ్ అధికారి హిమశ్రీ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన జగిత్యాల జిల్లా కలెక్టర్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 15



జగిత్యాల జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపర్చేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న సబ్జెక్టుల వారీ వృత్యంతర శిక్షణా కార్యక్రమా లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు.జిల్లా కేంద్రంలోని జ్ఞాన హైస్కూల్లో ఆంగ్లం సబ్జెక్టుకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన కలెక్టర్, శిక్షణ నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ బోధనను తరగతి గదిలో కూర్చొని ప్రత్యక్షంగా వీక్షించి, ముఖ్యంగా కృత్రిమ మేధను తరగతి గదిలో విద్యార్థుల అభ్యాసానికి ఎలా సమర్థవంతంగా విని యోగించుకోవచ్చనే అంశంపై అందించిన శిక్షణను ఆసక్తిగా పరిశీలించారు.ఆంగ్ల భాష బోధనలో స్పోకెన్ ఇంగ్లీష్,విద్యార్థి కేంద్రిత బోధనా పద్ధతులు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,కృత్రిమ మేధ ఆధారిత బోధనా విధానాలపై ఉపాధ్యాయులకు సమ గ్ర శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడు తూ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని ప్రతి ఉపాధ్యా యుడు తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యా లు, సృజనాత్మకత, ఆలోచనా సామర్థ్యాలను పెంపొం దించడంలో ఆధునిక బోధనా విధానాలు ఎంతో ఉప యోగపడతాయని పేర్కొన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి శిక్షణా అవకాశాలను ప్రతి ఉపాధ్యాయు డు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమ ంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు,రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యా యులు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ బిల్లులకు మళ్లింపు నిర్ణయం ఉపసంహరించాలి

-డీపీఓకు జగిత్యాల నియోజకవర్గ సర్పంచుల వినతి

జగిత్యాల జిల్లా, జూలై 15 (తెలంగాణ పత్రిక):



గ్రామపంచాయతీ నిధులలో 15 శాతం మొత్తాన్ని కరెంట్ బిల్లుల చెల్లింపునకు మళ్లించే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవడంతో పాటు, విద్యుత్ బిల్లుల చెల్లింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరుతూ జగిత్యాల నియోజకవర్గానికి చెందిన సర్పంచులు బుధవారం జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) మదన్ మోహన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీల శుభ్రపరిచే పనులు, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, దోమల నివారణ చర్యలు, చెత్త సేకరణ వంటి అత్యవసర సేవలను నిరంతరాయంగా నిర్వహించాల్సిన పరిస్థితి ఉంద న్నారు. గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు విడుదల కాకపోవడంతో పాటు, గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు కూడా పెండిం గ్‌లో ఉండటంతో పంచా యతీలు తీవ్ర ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నాయ ని తెలిపారు. ఇలాంటి పరి స్థితుల్లో గ్రామపంచాయతీ నిధులలోని 15 శాతం మొత్తాన్ని కరెంట్ బిల్లుల చెల్లింపునకు మళ్లిస్తే గ్రా మాభివృద్ధి పనులు పూర్తి గా దెబ్బతింటాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ బిల్లుల కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, గ్రామపంచాయతీ నిధులను గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి అత్యవసర అవసరాలకే వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సర్పంచుల వినతిని స్వీకరించిన డీపీఓ మదన్ మోహన్, ఈ అంశాన్ని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యల కోసం నివేదిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజేందర్, సతీష్, గంగన్న, మహేష్, లక్ష్మి--రవి, రవి, కవిత--స్వామి రెడ్డి, ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండెపల్లి మోడల్ స్కూల్‌లో జూలై 17న స్పాట్ అడ్మిషన్లు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 15, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని మండెపల్లి మోడల్ స్కూల్‌లో వివిధ తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం జూలై 17, 2026 (శుక్రవారం) స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మామిళ్ల విఠల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 10 గంటలకు 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్ల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించి, విద్యార్థుల ప్రతిభ ఆధారంగా అడ్మిషన్లు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అందువల్ల ఆసక్తి గల విద్యార్థులు అవసరమైన విద్యార్హత పత్రాలతో పాఠశాలకు హాజరై ఈ స్పాట్ అడ్మిషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# అర్హులైన ఏ ఒక్కరు ఓటు హక్కు కోల్పోవద్దు

-కాంగ్రెస్ మండల ఆధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 15

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ప్రక్రియ పారదర్శకంగా నిబంధనల ప్రకారం ఉండాలని అర్హులైన ఏ ఒక్కరు ఓటు హక్కు కోల్పోవద్దని కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ బూత్ లెవెల్ అధికారి (బిఎల్వో)సర్ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని తెలిపారు. ఎలాంటి నిర్లక్ష్యం కారణంగా ఒక్క అర్హుడి పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకూడదన్నారు. బూత్ లెవెల్ అధికారులు ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించాలని కోరారు. దరఖాస్తులు స్వీకరించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు ప్రతి ఓటరు సర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని తమ వివరాలను ధృవీకరించుకోవాలని సూచించారు. పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు ఉంటే వెంటనే సంబంధిత ఫారాలు సమర్పించాలని తెలుపుతూ ఓటు హక్కునుకాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు చూడాలని కోరారు.

# వర్షం కోసం గ్రామ దేవతలకు మహిళల మొక్కులు... బిందెలతో అభిషేకాలు



గంగారం మండల ప్రతినిధి:- జూలై 15. (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, గంగారం మండల కేంద్రం పరిధిలోని పెద్ద ఎల్లాపురం గ్రామంలో, సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయి. విత్తిన విత్తనాలు మొలకెత్తక, రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ నేపద్యంలో వర్షం కురిపించాలని వేడుకుంటూ.. పెద్దఎల్లాపురం గ్రామ మహిళలు బుధవారం రోజున గ్రామంలోని ప్రధాన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ బొడ్రాయి, శ్రీ ముత్యాలమ్మ, శ్రీ హనుమాన్ స్వామి, శ్రీ పెద్దమ్మ తల్లి దేవతల వద్దకు బిందెలు, కలశాలతో నీళ్లు తీసుకెళ్లి అభిషేకాలు చేశారు. పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అమ్మా తల్లి... మా కడుపు నింపే రైతన్నను ఆదుకో... మా ఊరిపై వర్షం కురిపించు... పంటలు పచ్చగా ఉండేలా చూడు" అంటూ మహిళలు కన్నీటితో ప్రార్థనలు చేశారు. గ్రామ పెద్దలు, యువకులు కూడా ఈ పూజల్లో పాల్గొన్నారు. గ్రామ సాంప్రదాయం ప్రకారం ఇలా గ్రామదేవతలకు మొక్కులు చెల్లిస్తే తప్పకుండా వర్షాలు కురుస్తాయని, పంటలు బాగా పండుతాయని గ్రామస్తులు నమ్మకం వ్యక్తం చేశారు. వర్షం పడకపోతే ఈ సంవత్సరం పంట నష్టపోతామని, ప్రభుత్వం కూడా రైతులను ఆదుకోవాలని రైతులు కోరారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## తాడిచర్ల--2 బ్లాక్ సాధన విజయోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న సింగరేణి డైరెక్టర్ పిడపి కె. వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 15

తాడిచర్ల--2 బొగ్గు బ్లాక్‌కు మైనింగ్ లీజు మంజూరు కావడం సందర్భంగా నిర్వహిస్తున్న విజయోత్సవాల్లో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని పీవీకే--5 ఇంక్లైన్ ఆర్ సి హెచ్ పి లో ప్రత్యేక కార్యక్రమాలు (బుదవారం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేమ్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగులను అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (పీ & పీ) కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తాడిచర్ల--2 బ్లాక్ సాధన సింగరేణి సంస్థ భవిష్యత్తుకు అత్యంత కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ విజయోత్సవం సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి నూతన దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. సంస్థ పురోగతికి ప్రతి ఉద్యోగి సమిష్టిగా కృషి చేయాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించే దిశగా అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.





విజయోత్సవ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని తాడిచర్ల--2 బ్లాక్ మైనింగ్ లీజు సాధన పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీఎం ఎం. షాలేమ్ రాజు మాట్లాడుతూ, తాడిచర్ల--2 బొగ్గు బ్లాక్ మైనింగ్ లీజు సాధనతో సింగరేణి సంస్థకు సుస్థిరమైన భవిష్యత్తు ఏర్పడిందన్నారు. సంస్థ అభివృద్ధి, కార్మిక సంక్షేమం, కొత్త బొగ్గు గనుల సాధన, ఉత్పత్తి వ్యయ నియంత్రణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, పునరుత్పాదక ఇంధన రంగంలో విస్తరణ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, సంస్థ పురోగతికి కట్టుబడి ఉందని ఉద్యోగులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పిడపి కె .వెంకటేశ్వర్లు తో పాటు కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేమ్ రాజు వికెసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ ఎంవి. నరసింహారావు ఎస్వోటు జీఎం ఎం గోవిందరావు , పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి పీవీకే ఏజెంట్ రామ్ భరోస్ మెహతో , పీవీకే-5 మేనేజర్ రవి కిరణ్ , ఏరియా ఇంజినీర్ వి రామకృష్ణ ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు , పీవీకే వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ ఇంచార్జ్ ఆర్ సి హెచ్ పి యశస్వి. ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ భూక్యా రమేశ్, ఐఎన్ టియుసి ఫిట్ సెక్రటరీ చిలక రాజయ్య గని అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సూపర్వైజర్లు ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోలుర్, జవుల(బి) ఆరోగ్య ఉప కేంద్రంలను ప్రారంభించిన: ఎమ్మెల్యే పవార్ రామారావు పాటిల్

తానూర్:15జూలై(తెలంగాణ పత్రిక)

మండలంలోని కోలూర్, జవుల(బి), గ్రామంలో నూతనంగా ఆయుష్మాన్ భారత్ పథకం కింద నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే రామారావు పాటిల్ బుధవారం ప్రారంభించారు. అనంతరం జీవుల(బి) గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నిర్మించిన ప్రహరీ గోడను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య, విద్యా రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు,





విద్యార్థులకు సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, మండల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది, మండల నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం







గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 15

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున పలు బాధిత కుటుంబాలను మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ పరామర్శించారు ముందుగా మండల కేంద్రానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మల్యాల రాజ్‌వీర్ ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారి గృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు అనంతరం ఇటీవల జరిగిన కారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకులు కోట అనిల్, బంగ్లా అన్వేష్ గౌడ్ కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు ఈకార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా శనిగరపు శంకర్, బంగ్లా రాజుగౌడ్, టేకుమల్ల ప్రవీణ్, లక్ష్మీనారాయణ గౌడ్, దోసల చంద్రం, దేశెట్టి రాజశేఖర్ అక్క పెల్లి బాలయ్య, లక్కం నాంపల్లి శనిగరపు నరేష్ వర్మ కుడెల్లి ప్రవీణ్ ఎర్ర నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


## మిర్యాలగూడలో చౌరస్తాలు పునరుద్ధరించాలి

-ప్రజలకు ఇబ్బందులు కలిగించే యూ-టర్న్‌లను వెంటనే తొలగించాలి.

-తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్.

మిర్యాలగూడ ప్రతినిధి//జులై 15:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణం గుండా వెళ్లే కోదాడ--జడ్చర్ల జాతీయ నాలుగు లేన్ల రహదారి నిర్మాణంలో భాగంగా ప్రధాన చౌరస్తాలను మూసివేసి డివైడర్లు నిర్మించడం వల్ల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కారణంగా పట్టణంలోని చౌరస్తాలను పునరుద్ధరించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ అన్నారు. నాలుగు దారులు కలిసే ప్రధాన కూడళ్లను యథాతథంగా చౌరస్తాలుగా కొనసాగించకుండా అవసరం లేని ప్రాంతాల్లో యూ-టర్న్‌లు ఏర్పాటు చేయడం ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. దీంతో ద్విచక్ర వాహనాలు, కార్లు, లారీలు, స్కూల్ బస్సులు, అత్యవసర సేవల వాహనాలు అనవసరంగా



ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తోంది ఫలితంగా సమయం ఇంధనం వృథా కావడంతో పాటు ట్రాఫిక్ రద్దీ పెరిగి రోడ్డు ప్రమాదాల కూడా అధికమవుతోంది ముఖ్యంగా కాలినడకన వెళ్లే పాదచారులు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, చిన్నారులు రోడ్లు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చోట సురక్షిత పాదచారుల క్రాసింగ్‌లు ఏర్పాటు చేయడం అత్యవసరం ప్రజల విజ్ఞప్తులు, నిరసనలు కొనసాగుతున్నప్పటికీ అధికారులు చౌరస్తాలను పునరుద్ధరించే చర్యలు చేపట్టకుండా ఇప్పటికే ఉన్న డివైడర్ల ఎత్తును మరింత పెంచడం స్థానికులను తీవ్ర నిరాశకు గురి చేసింది. ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించే రహదారులు ప్రజలకు సౌకర్యాన్ని కల్పించేలా ఉండాలి. తప్ప, ఇబ్బందులు సృష్టించేలా ఉండకూడదు సంబంధిత జాతీయ రహదారి అధికారులు వెంటనే స్పందించి ప్రధాన కూడళ్లను తిరిగి చౌరస్తాలుగా ఏర్పాటు చేయాలి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న అనవసర యూ-టర్న్‌లను తొలగించాలి. అవసరమైన చోట సురక్షిత పాదచారుల క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలి ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలి. ప్రజల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్ణాటి శివరామకృష్ణ, యువజన సంఘం నాయకులు సంతోష్, శ్రీనివాస్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ నేరానికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు

-రూ.లక్ష బాండ్ ఫోర్ఫీట్‌కు చర్యలు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 15

అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ గతంలో కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిపై లక్ష్మీదేవిపల్లి పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పోలవరం జిల్లా, యటపాక మండలం, చింతలగూడెం గ్రామానికి చెందిన తిన్నబోయిన రవి కుమార్, జేసీబీ యజమాని. ఇతను గతంలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన కేసులో లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ ౩౪/2026లో, పి డి పి పి చట్టం సెక్షన్ 3 కింద 14.05.2026న ఏ4 నిందితుడిగా ఉన్నాడు. ఇతని అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు, భవిష్యత్తులో ఇలాంటి కాగ్నిజబుల్ నేరాలకు పాల్పడకుండా ఉండేలా పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని, కారణాలను తెలియజేసి, ఒక సంవత్సరం పాటు మంచి ప్రవర్తనతో ఉండేందుకు బైండోవర్ చేశారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. బైండోవర్ సమయంలో నిబంధనలను ఉల్లంఘించిన పక్షంలో రూ. లక్ష మొత్తాన్ని ప్రభుత్వానికి జప్తు చేసుకునే విధంగా బాండ్‌ను సమర్పించారు. అయితే బైండోవర్ నిబంధనలను ఉల్లంఘిస్తూ 18.05.2026న భద్రాచలం పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ ౩౩౪/2026లో పి డి పి పి చట్టం సెక్షన్ 3 కింద నమోదైన కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో, మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఆదేశాలను ఉల్లంఘించినందుకు రూ. లక్ష విలువైన బాండ్‌ను ఫోర్ఫీట్ చేయడానికి అవసరమైన చట్టపరమైన చర్యలు చేపట్టారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## నీటిని ఆదా చెద్దాం


-భావితరాలకు నీటి భద్రత కల్పిద్దాం - మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్, కాపా చంద్రకళ



ఖమ్మం జిల్లా ప్రతినిధి: జూలై 16 తెలంగాణ పత్రిక

నీటిని ఆదా చేసి భావితరాలకు నీటి భద్రతను కల్పిద్దామని వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ అన్నారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న నీటి భద్రత కార్యక్రమాన్ని, బుధవారం పురపాలక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ జల్ సంచయ్ జన్ భగిధారి నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ నీటిని పొదుపుగా ఆదుకోవాలని, భవిష్యత్తు తరాలకు నీటి కొరత రాకుండా చూడాలని అన్నారు. ప్రతినీటిబొట్టు ఎంతో విలువైనదని రాబోవు కాలంలో తీవ్రమైన నీటి ఎద్దడి ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్న విషయాన్ని తెలియజేశారు. భావితరాలకు నీటి కొరత లేకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కేంద్ర జల వనరుల శాఖ సూచనలను పాటిస్తూ ప్రజలు పొదుపు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంటలను ఏర్పాటు చేసుకొని భూగర్భ జలాల పటిష్టతకు పాట పాడాలని చైర్ పర్సన్ సూచించారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, యువతి, యువకులు సమిష్టిగా జె ఎ జె బి 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి పౌరుడు పాటుపడాలని తెలిపారు. అంతకుముందు జడ్పీఎస్ఎస్ గర్ల్స్ హైస్కూల్లో నీటి ప్రాధాన్యతపై విద్యార్థినీల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కమిషనర్ మేడూరి రామచంద్రరావు, టిపిబిఓ మల్లేష్, మేనేజర్ సుధీర్, స్కూల్ హెచ్ఎం మల్లేశ్వరి, కౌన్సిలర్లు నిమ్మ తోట శ్రావణి, సులోచన, భత్తుల సుమతి పురపాలక సిబ్బంది, స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐఐఐటికి ఎంపికైన విద్యార్థినికి ఆర్థిక సహాయం



కామారెడ్డి , జులై 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన వడ్ల నక్షత్ర బాసర ఐఐఐటి ఎంపికైంది తమ ఆర్థిక పరిస్థితి బాగాలేదని జిల్లా కలెక్టర్ ఆశిస్ సాంగ్వ్యాన్ కు విన్నవించుకోగా ఆయన రెడ్ క్రాస్ సొసైటీ నుండి 5,000 వేల రూపాయల ఆర్థిక సాయం విద్యార్థిని నక్షత్రకు అందజేశారు కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఎన్ వై గిరి, రెడ్ క్రాస్ సొసైటీ సొసైటీ ప్రతినిధులు ఎం.రాజన్న , అంకన్నగారి నాగరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జిల్లా అధికారుల ఆకస్మిక తనిఖీ





మంగపేట, జులై 15( తెలంగాణ పత్రిక ):

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గోపాల్ రావు ఆధ్వర్యంలో బుధవారం ములుగు జిల్లా మంగపేట మండలంలో వైద్య బృందం పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసింది. అధికారుల బృందం మొదటగా చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అనంతరం బ్రాహ్మణపల్లి సబ్ సెంటర్‌ను, ఆ తర్వాత మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై సిబ్బందితో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అలసత్వం వహించకూడదని, విధుల్లో అలసత్వాన్ని సహించేది లేదని అధికారులు స్పష్టం చేశారు.

**మొక్కలు నాటిన అధికారులు:**

తనిఖీల్లో భాగంగా చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి ఆరోగ్య కేంద్రాల ఆవరణలో జిల్లా అధికారులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ తనిఖీల్లో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావుతో పాటు డెప్యూటీ డీఎంహెచ్ఓ లు డాక్టర్ సుధీర్, డాక్టర్ క్రాంతికుమార్, పీఓ ఎన్‌సీడీ , పీఓ ఎన్‌టీఈపీ డాక్టర్ రంజిత్, మరియు డాక్టర్ రవితేజలు,ఆయా పీహెచ్‌సీల వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.**

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జూలై 15



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి దరఖాస్తు ఫారాలను పంపిణీ చేయగా, ఇప్పటివరకు జిల్లాలో సుమారు 60 శాతం ఫారాలు సేకరించడం జరిగిందన్నారు. మిగిలిన ఫారాలను కూడా ఈ నెల 24వ తేదీలోపు సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని ప్రజలను కోరారు. ప్రజలకు ఫారాలు నింపడంలో ఏవైనా సందేహాలు ఉంటే తమ పరిధిలోని బీఎల్ఓలను లేదా ఎన్నికల అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రతి ఓటరికి అవసరమైన సహాయం అందించేందుకు ఎన్నికల సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఫారాల సేకరణ, డిజిటైజేషన్ ప్రక్రియ ఆశించిన స్థాయిలో లేకపోవడంతో బీఎల్ఓలతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి, ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. కొంతమంది ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో నివసించడం లేదని, వేరే ప్రాంతాలకు మారారని లేదా ఇతర ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్నారని బీఎల్ఓల ద్వారా సమాచారం అందుతోందన్నారు. అలాంటి వారు తప్పనిసరిగా సంబంధిత ఫారాన్ని పూర్తి చేసి తమ ప్రస్తుత వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. వేరే ప్రాంతంలో ఓటు ఉన్నట్లయితే ఆ వివరాలను ఫారంలో పేర్కొనడం ద్వారా అవసరమైన మార్పులు చేసి సరైన నియోజకవర్గంలో ఓటు కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకవేళ ఫారాలు సమర్పించకుండా ఎలాంటి స్పందన ఇవ్వకపోతే, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి ఓటరు జూలై 24వ తేదీలోపు ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓకు అందజేసి, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో ఇంటింటికి నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సమావేశంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, మెట్ పెల్లి, కోరుట్ల తహసీల్దార్లు నీత, చైతన్య, బి.ఎల్.వో లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ జిల్లాకే గర్వకారణం. ఎమ్మెల్యే ఏలేటి

**-గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పిన నిర్మల్ విద్యార్థులకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అభినందనలు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి జులై 15 (తెలంగాణ పత్రిక)



హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జే.ఆర్. ఇంటర్నేషనల్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన నిర్మల్ జిల్లాకు చెందిన 16 మంది విద్యార్థులకు బీజేపీ శాసనసభాపక్ష నేత, ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి అభినందించారు. ఏప్రిల్ 26న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జే.ఆర్. ఇంటర్నేషనల్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అటెంప్ట్‌లో సుమారు 1,800 మంది విద్యార్థులు ఒకేసారి 30 నిమిషాల పాటు కరాటేకు సంబంధించిన విన్యాసాలను ప్రదర్శించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిర్మల్ జిల్లాకు చెందిన 16 మంది విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అటెంప్ట్ సర్టిఫికెట్లు, మెడల్స్ అందుకోవడం జిల్లాకు గర్వకారణమని ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, కోచ్‌లను మరియు జే.ఆర్. ఇంటర్నేషనల్ కరాటే అకాడమీ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి నిర్మల్ జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ లో సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి// జులై 15:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని చింతపల్లి గ్రామంలో మరియు మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డ్ లలో బూత్‌లలో కొనసాగుతున్న "సర్" కార్యక్రమాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యక్షంగా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి బూత్‌లో నమోదవుతున్న దరఖాస్తులు, ఓటరు వివరాల సవరణ ప్రక్రియ, అర్హులైన ఓటర్ల నమోదు, అవసరమైన ధ్రువపత్రాల పరిశీలన, ప్రజలకు అందుతున్న సేవలపై ఎమ్మెల్యే సమగ్రంగా ఆరా తీశారు. కార్యక్రమం పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా మరియు నిర్ణీత గడువులోపు పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం బూత్ లెవల్ అధికారులతో బి ఎల్ ఓ లతో మాట్లాడిన ఎమ్మెల్యే, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి అర్హుడైన ఓటరికి న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ ఎవరూ ఇబ్బందులు పడకుండా సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా బూత్ లెవల్ ఏజెంట్లు బి ఎల్ ఎ లు కూడా పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తూ, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా అత్యంత కీలకమని, ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా అధికారులు, బిఎల్ఓ లు బిఎల్ఏ లు సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, బిఎల్ఓ లు బిఎల్ఏ లు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూలై 15 (తెలంగాణ పత్రిక)

లక్ష్మణచందా మండల కేంద్రంలో రూ.30 లక్షలతో ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ (అగ్రికల్చర్ గోదాం) నిర్మాణానికి శంకుస్థాపన చేసిన బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులు (వీ+చీ=జు+టా) రూ.30 లక్షలతో నిర్మించనున్న ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ (అగ్రికల్చర్ గోదాం) నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని శాస్త్రీయ పద్ధతిలో భద్రపరిచేందుకు ఈ గోదాంలు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. రైతులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు, మండల అధ్యక్షులు చిన్నయ్య, మాజీ ఎంపీపీ అడ్వాల రమేష్, మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి, నాయకులు రంజిత్, మండల అధికారులు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రగుడు మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 15, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మొదటి వార్డులో రగుడు మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ మహిళలు, యువతులు ఉదయం నుంచే నూతన వస్త్రాలు ధరించి, తలపై అందంగా అలంకరించిన బోనాలను మోసుకుంటూ తమ ఇళ్ల నుంచి ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. "అమ్మ తల్లి" నామస్మరణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి. అనంతరం గ్రామదేవత పోచమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మొదటి వార్డు కౌన్సిలర్ బూర బాలమల్లు, మాజీ కౌన్సిలర్ పోచవేని సత్య ఎల్లయ్య యాదవ్, రగుడు మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిరిసిల్ల నరసయ్య, గొల్లపల్లి మహేందర్, గొల్లపల్లి మహిపాల్, గొల్లపల్లి దావీదు, గొల్లపల్లి నవీన్, సిరిసిల్ల రాజనర్సు, సిరిసిల్ల దేవయ్య, సిరిసిల్ల ప్రశాంత్తో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితులపై ప్రత్యామ్నాయ, పంట మార్పిడి అవగాహన సదస్సు

**-గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్**

గూడూరు మండల ప్రతినిధి:- జులై 15. (తెలంగాణ పత్రిక):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని జగన్నాయకుల గూడెం గ్రామంలో, బుధవారం రోజున వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో, రైతులకు పెసర్లు, కందులు, మినుములు, ఆయిల్ ఫామ్, బొబ్బర్లు, జొన్నలు మొదలగు ప్రత్యామ్నాయ పంటలు అలాగే పంట మార్పిడి విధానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. అలాగే పంట మార్పిడి ద్వారా భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు దిగుబడులు, ఆదాయం పెరుగుతాయని వివరించారు. మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మలిక్ రైతులకు ప్రభుత్వ సూచనలు, శాఖ అందిస్తున్న సేవలు, వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర పంట నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మనోజ్, గ్రామ సర్పంచ్ సోలం సాగర్ రాధా, రైతులు అలాగే గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



# హల్దీవాగుకు నీరే జీవనాధారం.. విడుదల చేయాలి







**-కొండపోచమ్మ సాగర్ వద్ద బీఆర్ఎస్ నాయకుల నిరసన.. ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 15 (తెలంగాణ పత్రిక): హల్దీవాగు పరివాహక ప్రాంతంలోని వేలాది ఎకరాల సాగు భూములను కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ "హల్దీ బచావో" ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. కొండపోచమ్మ సాగర్ నుంచి హల్దీవాగులోకి తక్షణమే సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ రైతు సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే హల్దీవాగు పరివాహక గ్రామాల్లో పాదయాత్రలు, నిరసన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని జిల్లావ్యాప్తంగా విస్తరిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మాజీ మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ, గౌడ్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణ,బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు శాకారం శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకుడు వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ, వర్షాభావం కారణంగా హల్దీవాగు పరివాహక ప్రాంత రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు అప్పులు చేసి సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొన్నప్పటికీ ప్రభుత్వం సాగునీటి విడుదలపై చొరవ చూపడం లేదని విమర్శించారు. కొండపోచమ్మ సాగర్‌లో తగినంత నీటి నిల్వలు ఉన్నప్పటికీ హల్దీవాగు ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయకపోవడం వల్ల వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. రైతుల ప్రాణాధారమైన వ్యవసాయాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకుని వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**కొండపోచమ్మ సాగర్ వద్ద బీఆర్ఎస్ నాయకుల నిరసన..**

సమావేశం అనంతరం బీఆర్ఎస్ నాయకులు కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. రిజర్వాయర్‌లో నీరు ఉన్నా విడుదల చేయకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోకపోతే హల్దీవాగు పరివాహక ప్రాంతంలోని అన్ని గ్రామాల్లో "హల్దీ బచావో" పేరుతో పాదయాత్రలు నిర్వహించి రైతులను సంఘటితం చేస్తామని, అవసరమైతే జిల్లా స్థాయిలో భారీ ఆందోళనలకు శ్రీకారం చుడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. రైతుల ప్రయోజనాల కోసం చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి పట్టణ అధ్యక్షులు అశోక్ గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు తోట నరసింహులు ఖాజా మైనుద్దీన్ వెల్దుర్తి ఉపసర్పంచ్ శ్రావణ్ కుమార్ శంకర్ రెడ్డి నెల్లూరు సర్పంచ్ రంగారెడ్డి గ్యాస్ శ్రీనివాస్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హట్టి ఆశ్రమ పాఠశాలలో అస్తవ్యస్తం..



**-అన్నం లేక విద్యార్థుల ఆకలి కేకలు!**
**-ఆకలితో రోడ్డెక్కేందుకు ప్రయత్నించిన విద్యార్థులు.. హుటాహుటిన రంగంలోకి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్ బృందం!**
**-ఐటీడీఏ పీవో మంద మకరందు హామీతో సద్దుమణిగిన ఆందోళన.. రాత్రి 10:30 గంటలకు విద్యార్థులకు భోజన సౌకర్యం**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జులై 15 (తెలంగాణ పత్రిక) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని హట్టి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు మధ్యాహ్నం నుంచి అన్నం తినకుండా తీవ్ర ఆందోళనకు దిగారు. మధ్యాహ్నం వండిన అన్నం ఏమాత్రం బాగోలేకపోవడంతో, కనీసం సాయంత్రమైనా మంచి భోజనం దొరుకుతుందని ఆశించిన విద్యార్థులకు తీవ్ర నిరాశే ఎదురైంది. సాయంత్రం వండిన కూరలో నీళ్లు, కారం, ఉప్పు, పసుపు తప్ప మరేమీ లేకపోవడంతో.. "ఇలాంటి దారుణమైన అన్నం మేమెలా తినాలి?" అంటూ విద్యార్థులు తీవ్ర ఆవేదనతో, ఆకలి తట్టుకోలేక పాఠశాల నుంచి బయటకు వెళ్లడానికి ప్రయత్నించారు. ఈ ఉద్రిక్త పరిస్థితిని తెలుసుకున్న వెంటనే ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్ విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు సెడ్మకి తుకారాం, మహిళా సంఘం నాయకురాలు కోవ ఇందిరా, టైగర్ సేనా జిల్లా ప్రధాన కార్యదర్శి మడవి పురుషోత్తం, విద్యార్థి సంఘం నాయకులు మడవి తులసిరాం, తుడుందెబ్బ మండల నాయకులు బాధిరావు, మరియు తదితర ఆదివాసి సంఘాల నాయకులు హుటాహుటిన పాఠశాలకు చేరుకున్నారు. బయటకు వెళ్తున్న విద్యార్థులను శాంతింపజేసి, వారిని కూర్చోబెట్టి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులు వ్యక్తపరిచిన ప్రధాన సమస్యలు ఉ డిమాండ్లు:

**హెచ్ ఎం మేడం బాధ్యతారాహిత్యం:**

పాఠశాల ఇంత అస్తవ్యస్తం కావడానికి ముఖ్య కారణం హెచ్ ఎం మేడమే. విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నా ఆమె కనీసం ఆఫీస్ రూమ్ నుండి బయటకు రాలేదు. పైగా మతిస్థిమితం లేని వ్యక్తిలా ప్రవర్తిస్తూ విద్యార్థులను వేధింపులకు గురిచేస్తోంది. బోధన కరువైంది: హెచ్ ఎం మేడం సోషల్ స్టడీస్ సబ్జెక్ట్ చెప్పుండాలి, కానీ ఆమె ఎప్పుడూ తరగతులకు వచ్చి బోధన చేయడం లేదు. విద్యార్థుల చదువు పూర్తిగా నాశనమవుతోంది.

**సరుకుల దుర్వినియోగం:**

హెచ్ ఎం మేడమే వార్డెన్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తూ.. పాఠశాలకు వచ్చే బియ్యం, సరుకులు, వస్తువులు, ఆహారం విద్యార్థులకు వచ్చే బిస్కెట్లను సైతం ఇష్టానుసారంగా తరలిస్తోంది. వంట వర్కర్లకు సరుకులు చాలా తక్కువగా ఇవ్వడం వల్లే వంటలు ఇంత దారుణంగా తయారవుతున్నాయి.

**సిబ్బంది దుర్వర్తన:**

పాఠశాల విద్యార్థులకే కాక, ఇక్కడి సిబ్బందికి కూడా కనీస మర్యాద లేదు. పిల్లలకు అనారోగ్యం వస్తే తల్లిదండ్రులను పిలిపించి ఇక్కడే ఉంచుతూ, వారిని అవమానకరంగా మాట్లాడుతోంది.

**తాగుబోతు వాచ్‌మెన్, వర్కర్ వేధింపులు:**

హెచ్ ఎం పర్యవేక్షణ లేకపోవడంతో వాచ్‌మెన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, మద్యం సేవించి విద్యార్థులపై అనుచితంగా ప్రవర్తిస్తున్నాడు. అలాగే ఒక మహిళా వర్కర్ విద్యార్థులను కన్నతల్లిదండ్రులను కూడా తిట్టని విధంగా అత్యంత దారుణమైన బూతులతో వేధిస్తోంది.

బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న హెచ్ ఎం మేడం మాకు వద్దు, ఆమెపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. అలాగే సదరు వాచ్‌మెన్, వర్కర్‌ను విధుల్లోంచి తొలగించేంత వరకు మేము తరగతులను బహిష్కరిస్తామని అన్నారు

**ఆదివాసి సంఘాల నేతల మద్దతు ఐటీడీఏ పీవో చొరవ:**

విద్యార్థుల ఆందోళన తీవ్ర రూపం దాల్చిన సమయాన, హెచ్ ఎం మేడం కనీసం విద్యార్థుల దగ్గరకు వచ్చి మాట్లాడే మర్యాద కూడా చూపకపోవడంపై ఆదివాసి సంఘాల నాయకులు తీవ్ర అసంతృప్తి మరియు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని, విద్యార్థుల పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తూ నాయకులు కూడా ఆందోళనకు సిద్ధమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఐటీడీఏ పీవో మంద మకరందు చరవాణి (ఫోన్) ద్వారా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్ మరియు ఇతర నాయకులతో సంప్రదించారు. పాఠశాల విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని మీకు పూర్తి న్యాయం చేసే బాధ్యత నాది అని ఐటీడీఏ పీవో గట్టి హామీ ఇచ్చారు.

**సద్దుమణిగిన ఆందోళన రాత్రి వేళ భోజన ఏర్పాట్లు:**

పీవో గారి సానుకూల హామీతో విద్యార్థులు ఆందోళన విరమించారు. మధ్యాహ్నం నుండి పస్తులున్న విద్యార్థుల పరిస్థితిని గమనించిన కోవ విజయ్ కుమార్ మరియు ఇతర నాయకులు వెంటనే వంట వర్కర్లతో మాట్లాడి, రాత్రి 10:30 గంటల సమయంలో ప్రత్యేకంగా మళ్లీ అన్నం, కూర వండించి విద్యార్థుల ఆకలి తీర్చి, వారిని ప్రశాంతంగా నిద్రపుచ్చారు. అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే హెచ్ ఎం పై, సిబ్బందిపై చర్యలు తీసుకోకపోతే తదుపరి కార్యాచరణ తీవ్రంగా ఉంటుందని ఆదివాసి సంఘాల నాయకులు హెచ్చరించారు.



# బొల్లం మల్లయ్య యాదవ్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి




మునగాల – ప్రతినిధి, జూలై 15, తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని మునగాల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మునగాల పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసర్ల కోటయ్య మాట్లాడుతూ నిన్న తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ప్రెస్ మీట్ లో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, లేనియెడల కాంగ్రెస్ పార్టీ తరుపున తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో నిరసన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో బుచ్చి పాపయ్య, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, కాళే సామెల్, ముస్కుల సైదీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 100 ఆదర్శ వివాహాల సేవకు సుకన్యకు నంది అవార్డు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 15, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన డా. బోర్రోజు నరసింహాచారి -- లక్ష్మీ దంపతుల కుమార్తె సుకన్యకు సామాజిక సేవా రంగంలో చేసిన విశేష కృషికి నంది అవార్డు లభించింది. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, దేవి మ్యాట్రిమోనీ ద్వారా 100కు పైగా ఆదర్శ వివాహాలు జరిపించి సమాజానికి అందించిన సేవలను గుర్తించి జన సాహిత్య అకాడమీ ఈ అవార్డును ప్రదానం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య చేతుల మీదుగా సుకన్య నంది అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సుకన్య మాట్లాడుతూ, ఈ అవార్డు వెనుక తన కృషి, అంకితభావం, హార్డ్‌వర్క్ ఎంతో ఉందని తెలిపారు. ఒక ఆదర్శ వివాహాన్ని జరిపించడం అంటే రెండు కుటుంబాలను ఒప్పించి, వారి మధ్య ప్రేమ, ఆప్యాయతలు పెంపొందించి, వారిని ఒక కుటుంబంగా కలపడమేనని పేర్కొన్నారు. సమాజంలో కుటుంబ బంధాలను బలోపేతం చేస్తూ, ఆదర్శ సమాజ నిర్మాణానికి తోడ్పడటమే తమ లక్ష్యమని ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, సామాజిక సేవకులు సుకన్యను అభినందిస్తూ, ఆమె సేవలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.

# మహమ్మద్ లాల ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 15, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పోలీస్ స్టేషన్లో బుధవారం రోజున సే నో టు స్టాప్ డ్రగ్స్ అను పోస్టర్లు ప్రొటెక్షన్ ఆఫ్ లీగల్ అండ్ ఉమెన్ రైట్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ డిప్యూటీ చైర్మన్ మహమ్మద్ లాల మరియు వారి కమిటీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట సీఐ వెంకటేష్ చేతుల మీదుగా పోస్టర్లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా సీఐ వెంకటేష్ మాట్లాడుతూ యువత చెడు మార్గాలకు వెళ్లకుండా మంచి మార్గంలో వెళ్ళే విధంగా తమ వంతు కృషి చేయాలని లీగల్ టీం సభ్యులకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట ఎస్సై కె రాహుల్ రెడ్డి మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా లీగల్ ప్రెసిడెంట్ సురేందర్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ సెక్రటరీ బండి పరిశ్రమలు వైస్ ప్రెసిడెంట్ మనోజ్ ఆర్గనైజర్ సెక్రెటరీ అనిల్ డిప్యూటీ సెక్రెటరీ విశ్వేశ్వర్ లు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి టీజీవిపి

-ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆద్యక్షుడు కొట్టూరి ప్రవీణ్ కుమార్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 15 (తెలంగాణ పత్రిక)




అదిలాబాద్ జిల్లా లో నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నూతన అడ్మిషన్ల ప్రక్రియ టెక్నో. మెమోరియల్. కాన్సెప్ట్ . స్టార్ ప్రైమ్ . తోకలు ఈకలు పెట్టుకొని స్వంత భవనాలు. పర్మిషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తా ఉంటేనే ఆ తోకలను వెంటనే కత్తిరించాలని విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేస్తా ఉన్నాం .? ప్రయత్నాలు చేసి ముగించుకున్నా పరిశీలన చేయాల్సిన విద్యాశాఖ అధికారులు తమకేమీ తెలియనట్లుగా పట్టింపు లేని ధోరణితో మొద్దు పోతున్నారా ఈ సమావేశంలో అదిలాబాద్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కోట్టూరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ఫ్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుడ్డి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలి అలా నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని వారు తెలిపారు. జిల్లా యంత్రాంగం సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ నియోజకవర్గ కన్వీనర్ ఉల్లెంగుల సతీష్ కుమార్ సాయి చరణ్ ఉబేద్ సాయి కిరణ్ షేక్ రయాన్ షేక్ అయాన్ షేక్ అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌లో రాజకీయ పార్టీల ఏజెంట్లు క్రియాశీలక పాత్ర పోషించాలి

-ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూలై 15:





ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ--2026 కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలని జిల్లా ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి అన్నారు. బుధవారం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ--2026 కార్యక్రమంలో భాగంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నమోదు అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేసేందుకు కేవలం వారం రోజుల గడువు మాత్రమే మిగిలి ఉన్నందున ప్రజలను చైతన్యపరుస్తూ, వార్డు వారీగా బీఎల్ఏలు, బీఎల్వోలు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ములుగు మున్సిపాలిటీ, గోవిందరావుపేట మండలం పసర గ్రామం, ఏటూరునాగారం మండలం ఏటూరునాగారం గ్రామం, మంగపేట మండలం కమలాపూర్ గ్రామ పరిధిలోని పోలింగ్ స్టేషన్లలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు మరింత చొరవ చూపి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించడం, వాటిని సంబంధిత బీఎల్వోలకు అందజేయడం ద్వారా నిర్ణీత గడువులోపు డిజిటలైజేషన్ పూర్తి చేసేలా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఈఆర్వో, తహసీల్దార్ విజయభాస్కర్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపేలా అవగాహన కల్పించాలి



-అదనపు కలెక్టర్ సి.హెచ్ మహేందర్ జి.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూలై 15:

ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులు మొగ్గు చూపేలా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సి.హెచ్ మహేందర్ జి. ఆదేశించారు. బుదవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నీటి పారుదల శాఖ, వ్యవసాయ, ఉద్యాన, భూగర్భ జల వనరుల శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.

**ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..**

ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల గురించి రైతులకు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వివరించి చెప్పాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎంత వరి పంట సాగు చేశారు?. ఇతర పంటల సాగు ఎంత చేశారని ఒక నివేదిక తయారు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న సాగునీటి వనరుల ద్వారా గతేడాది ఎన్ని ఎకరాల్లో వరి సాగు చేశారు?. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆయా సాగునీటి వనరుల చివరి డిస్ట్రిబ్యూటర్ వరకు నీళ్లు అందుతాయా?. లేదా అని అంచనా వేసుకొని రైతులకు క్లుప్తంగా తెలియజేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే భూ గర్భ జల వనరుల శాఖ ఇచ్చిన నివేదికలు ఆశించిన స్థాయిలో లేవని, పంటల మార్పిడి అవశ్యకత ఎంతైనా అవసరం అనే విషయం జిల్లా రైతాంగానికి అర్థం అయ్యేలా అధికారులు తెలియ చెప్పాలన్నారు. ఆయిల్ ఫామ్ అంటే కేవలం ఉద్యాన శాఖ కు సంబంధించినదే అని ఏ ఈ వో లు నిర్లక్ష్యం చేయకుండా ఉద్యాన శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరిగిందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకం అని రైతులు తెలుసుకునే విధంగా అధికారులు ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతులతో ఇతర రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇక నుంచి ప్రతీ వారం వ్యవసాయ శాఖ అధికారుల డ్యూటీ చార్ట్ నివేదిక ను తనకు పంపించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మండలాల వారీగా వర్షపాతం, గతేడాది ఇదే సమయంలో సాగు చేసిన పంటల విస్తీర్ణం, ప్రస్తుతం సాగు విస్తీర్ణం ఎంత ? వచ్చే వారం పది రోజుల తర్వాత వాతావరణ పరిస్థితులు గురించి అదనపు కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ బిక్షపతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, నీటి పారుదల శాఖ అప్పల నాయుడు, ఉద్యాన శాఖ అధికారి సంజీవరావు, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, ఎస్ ఓ లాల్ నాయక్, ఇంజనీరింగ్ అధికారులు, అన్ని మండలాల ఏ వోలు, ఏ ఈ వో లు, ఉద్యాన శాఖ మండల అధికారులు పాల్గొన్నారు.



# మేర యువ భారత్ లో యువ వాలంటీర్ నియామకాలకు దరఖాస్తు ఆహ్వానం

కామారెడ్డి , జులై 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మరియు క్రీడాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో (మై భారత్), మేరా యువ భారత్ కామారెడ్డి జిల్లాలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసం మరియు గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాల నిర్మాణం కోసం యువ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తు ఆహ్వానించడం అయినది. ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల మేరా యువ భారత్ అధికారి బి. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని పెంచడం, నైపుణ్యాలను మెరుగుపరచడం మరియు ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లడం ప్రతి గ్రామంలో యువజన సంఘాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించడం, యువతకు సామాజిక సేవ వైపు తీసుకు వెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. అర్హత వయసు 18 నుంచి 29 సంవత్సరాల మధ్య ఉండాలి. విద్య అర్హతకనీసం పదో తరగతి ఉత్తీర్ణత కామారెడ్డి జిల్లాకు చెందిన వారై ఉండాలి సామాజిక సేవ పట్ల ఆసక్తి ఉండాలి. దరఖాస్తు విధానం ఆసక్తిగల అభ్యర్థులు మై భారత్ అధికారిక పోర్టల్ https://mybharat.gov.in/pages/ny_corps_gjt కు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకొని ఆన్లైన్ దరఖాస్తును సమర్పించాలని ఇందులో ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ నెల 20 -07-2026 ఎంపికైన అభ్యర్థులకు గౌరవ వేతనం 5000 రూపాయలు , రెండు సంవత్సరాల కాలం పాటు, ప్రతి మండలానికి ఇద్దరు యువ వాలెంటర్ లు అవసరం ఎంపిక విధానం ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. శిక్షణ మరియు సర్టిఫికెట్ అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు మేరా యువభారత్ నిజామాబాద్ కార్యాలయం ఫోన్ నెంబర్ 7780338076.

# 93,101,104 బి ఎల్ వోబ్లాక్ లను సందర్శించిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్



కామారెడ్డి,జులై 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో సర్ భాగంలో 93,101,104 డి ఎల్ వోబ్లాక్ సందర్శించిన దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ కాంగ్రెస్ పట్టణ టౌన్ అధ్యక్షులు సీతారాం మధు. త్వరగా పూర్తి చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ యాదగిరి,డైరెక్టర్ గోపాల్ రెడ్డి, మర్రి శేఖర్, అబ్రబోయిన రాజేందర్, నాగారపు,రాములు, సురేందర్, చింతల హరి బి ఎల్ ఓస్వరూప, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫామ్ ల ఆన్ లైన్ వెంటనే పూర్తి చేయాలి


-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూలై 15 (తెలంగాణ పత్రిక)

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యుమరేషన్ ఫాం ల డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం భైంసా పట్టణంలో ఎస్ఐఆర్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. పంపిణీ చేసిన ఎస్ఐఆర్ ఫాంలు, పూర్తి చేసిన ఆన్ లైన్ ప్రక్రియ, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియను మొత్తం పూర్తి పారదర్శకంగా పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం నిర్మల్ పట్టణంలోని 24 వ వార్డులో ఎస్ఐఆర్ తీరును పరిశీలించారు. ఆన్ లైన్ ప్రక్రియకు సంబంధించిన పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. బిఎల్ఓ యాప్ ను పరిశీలించారు. స్థానిక ఓటర్లతో మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ఫారములు పూరించి, వెంటనే ఫారములు బిఎల్ఓ లకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, తహసిల్దార్లు శశిభూషణ్, రాజు, ఎంపీడీవో నీరజ్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమాల్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి,జులై 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో గత సంవత్సరం వర్షాకాలంలో ఇల్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. ఈరోజు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవాలని ముగ్గులు పోసి న దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, కాంగ్రెస్ పట్టణ టౌన్ అధ్యక్షులు సీతారాం మధు, పంచాయతీ సెక్రెటరీ యాదగిరి వారికి ప్రోస్డింగ్ కాపీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం ద్వారా లబ్ధిదారులు పనియాల కవిత మిగతా ఇద్దరు లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్చార్జి మంత్రి సీతక్కకు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గోపాల్ రెడ్డి, మర్రి శేఖర్ రాములు, అబ్రబోయిన రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతయూతంగా ఓటరు నమోదు పత్రాల సమర్పణ

-టి యు డబ్ల్యు జే, ఐజేయు మండలం ప్రధాన కార్యదర్శి దర్శనం రాంబాబు

మాడుగులపల్లి,//నల్గొండ//జూలై 15:(తెలంగాణ పత్రిక):-



ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడం, ఓటరు జాబితాలో వివరాలను సరిచూసుకోవడం పౌరుడిగా మన కనీస బాధ్యత అని స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్ అన్నారు బుధవారం మాడుగులపల్లి మండల పరిధిలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఓటరు నమోదు సవరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే ఐజేయు మండల ప్రధాన కార్యదర్శి దర్శనం రాంబాబు తన ఓటరు గుర్తింపు కార్డుకు సంబంధించిన అవసరమైన పత్రాలను బూత్ లెవెల్ ఆఫీసర్ (బీఎల్ఓ) సుశీల కు అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఆరూరి నరేష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, మార్పులు చేర్పులు ఉన్నట్లయితే వెంటనే సరిచేసుకోవాలని సూచించారు గ్రామంలోని అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలు నిర్లక్ష్యం వీడి అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ దర్శనం మరియమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో అర్హులందరి పేర్లు నమోదు కావాలి...కొలను హన్మంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 15:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ డివిజన్‌లో కొనసాగు తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్ డివిజన్‌లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు. బూత్ స్థాయిలో జరుగుతున్న నమోదు, మార్పులు, చేర్పులు, సవరణల ప్రక్రియను పరిశీలించి సంబంధిత నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైన రాజ్యాంగబద్ధ హక్కు అని పేర్కొన్నారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కొత్తగా అర్హత పొందిన వారిని నమోదు చేయడంతో పాటు పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో అవసరమైన సవరణలు చేయించేందుకు పార్టీ శ్రేణులు ప్రజలకు సహకరించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు. ప్రజలకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం అందించడంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉంటుందని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హన్మంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ముత్యం రెడ్డి, 296వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కుల మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, సీనియర్ నాయకులు నర్సింగ్‌రావు గౌడ్, బొట్ల విజయకుమార్, మహేందర్ యాదవ్, కావలి శశికుమార్, పీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, ఆకుల ప్రేమ్‌కుమార్, బాబు, చిన్న ముత్యం రెడ్డి, మధు, జక్కుల కృష్ణ, సిరిగల బాబు, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఐఐఐటిలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

-రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశం

నిర్మల్ జిల్లా ప్రతినిధి జులై 15 (తెలంగాణ పత్రిక)





బాసర రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఐఐఐటి) విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యాభ్యాసం చేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. బుధవారం ఆయన వర్సిటీని సందర్శించి, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్యాంపస్‌లో విద్యార్థులకు నిరంతర విద్యుత్, సురక్షిత త్రాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజన సదుపాయాలు కల్పించడంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందుతున్న వసతులపై ఆరా తీశారు. ఏ విద్యార్థి చదువు మధ్యలో ఆపేయకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని, చదువు పూర్తయిన వెంటనే ఉపాధి అవకాశాలు లభించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. వర్సిటీలో అడ్మిషన్ల ప్రక్రియ, విద్యాబోధన తీరుపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, విద్యా ప్రమాణాలను పెంచేందుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వర్సిటీ అభివృద్ధి, వసతుల గురించి చైర్మన్‌కు వివరించారు. అనంతరం చైర్మన్ ను, కమిషన్ సభ్యులను అధికారులు సన్మానించారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కుస్రం నీలాదేవి, వైస్ చాన్సలర్ గోవర్ధన్, భైంసా ఏఎస్పీ సాయికిరణ్, డీఎస్పీ వెంకట రామయ్య, ఎస్సీ, ఎస్టీ సెల్ కన్వీనర్ అజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ గూడెం-మాడుగుల పల్లి రోడ్డు నిర్మాణ పనులు హస్తవ్యస్తాం

-రోడ్డు నిర్మాణ పనులు దగ్గర కంటికి కనిపించని ఆర్ అండ్ బి అధికారులు

-రోడ్డుపై ఎర్రమట్టి పోయడంతో మట్టిలో దిగబడుతున్న వాహనాలు

మాడుగులపల్లి//నల్గొండ//జూలై 15:(తెలంగాణ పత్రిక):-



ఎల్లమ్మ గూడెం- మాడుగుల పల్లి మధ్యలో జరుగుతున్న డబల్ రోడ్డు నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయి. ఆ యొక్క రోడ్డు మొత్తం అస్తవ్యస్తంగా తయారయింది. రోడ్లను పూర్తిగా తవ్వి ఎర్రమట్టి కుప్పలు పోసి వదిలేయడంతో రోడ్డు గుంతలు గుంతలుగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంత జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించాల్సిన ఆర్ అండ్ బి అధికారులు కనిపించకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనుల్లో భద్రత ప్రమాణాలు పాటించకపోవడంతో బుధవారం రోడ్డు పనులకు నీటి సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడింది. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ట్యాంకర్ పూర్తిగా దెబ్బతినగా కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రోడ్డు పనులు నత్తనడకన సాగుతూ ఉండటంతో ప్రతిరోజు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై సరైన హెచ్చరిక బోర్డులు భద్రతా ఏర్పాట్లు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన భద్రత చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# త్వరలోనే కుల సంఘాల భవన నిర్మాణ పనులు ప్రారంభం





-స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

-మూడో బ్రిడ్జి నిర్మాణ పనులను, సర్వీస్ రోడ్డు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను పరిశీలించిన విప్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 15, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంజూరైన బీసీ భవన్,అంబేద్కర్ భవన్, క్రిస్టియన్ భవన్, ఎస్టీ భవన్,నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బుధవారం వేములవాడ పట్టణంలో ఆయా భవనాల నిర్మాణానికి స్థలాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు..

నాలుగు భవనాలకు ఒక్కో భవనానికి 1 కోటి 30 లక్షలు మంజూరు కేటాయించగ టెండర్లు కూడా పూర్తి కావడం జరిగింది.. భవన నిర్మాణాలకు స్థలాన్ని కేటాయించడానికి అవసరమైన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు విప్ సూచించారు.. సమాజంలోని అన్ని వర్గాలకు ఉపయోగపడేలా నాణ్యమైన సౌకర్యాలతో ఈ భవనాలను నిర్మించనున్నట్లు తెలిపారు. అనంతరం ఫుట్ ఓవర్ బ్రిడ్జి ,తిప్పాపూర్‌లో నిర్మాణంలో ఉన్న మూడో బ్రిడ్జి పనులను విప్ పరిశీలించారు. ప్రస్తుతం పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. బ్రిడ్జి అందుబాటులోకి వస్తే పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని చెప్పారు. అదేవిధంగా తిప్పాపూర్ రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలకు సులభంగా చేరుకునేందుకు సర్వీస్ రోడ్డు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు..వేములవాడ పట్టణ అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి అభివృద్ధి పనిని స్వయంగా పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని విప్ తెలిపారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలి

-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండీ యాకూబ్

-సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి

పున్నం సారయ్య :



పట్టణ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులో నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పరదర్శకంగా నిర్వహించాలని సిపిఎం పార్టీ తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు పారదర్శకంగా కేటాయించాలని.... రెండు సంవత్సరాలుగా ఇల్లు పంపిణీ చేయాలని పోరాటం చేస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ సభ్యుల లిస్టును పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎండీ యాకూబ్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మాణాలు పూర్తయిన ఇండ్లను పంపిణీ చేయకుండా గత ప్రభుత్వం విస్మరించిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించి మూడు సంవత్సరాలు కావస్తున్న నీటికి పంపిణీ చేయకుండా కాలయాపన చేయడం సరికాదని అన్నారు. అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని రెండు సంవత్సరాలుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు ఆందోళన కార్యక్రమాలు రిలే దీక్షలు పలు రకాల నిరసనలు వ్యక్తం చేయడం జరిగిందని... అంతేకాకుండా ఎమ్మెల్యేకు అధికారులకు కలెక్టర్ కు వినతి పత్రాలు కూడా అందజేశామని అయినప్పటికీ నేటికి పంపిణీ చేయకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని అన్నారు. పంపిణీ చేయాలని పోరాటం చేస్తున్న సమయంలో సిపిఎం పార్టీ నాయకుల పై అక్రమ కేసులు బనాయించి జైలుకు కూడా పంపించారని అన్నారు. ఇప్పటికైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ సభ్యుల లిస్టును మీకు అందజేస్తున్నామని మేము పోరాటం చేసి అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని ఇప్పటికైనా అర్హులైన నిరుపేదలకు పారదర్శకంగా ఇండ్లను కేటాయించి మేము ఇచ్చిన లిస్టును కూడా పరిగణనలోకి తీసుకోవాలని లేని ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడ బోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, నాయకులు దొనుక దర్గయ్య, మర్క సాంబయ్య, శ్రీరంగం రాధా రామకృష్ణ, షమీనా, శ్రీలత, అమీనా, స్వర్ణలత, దస్తరి భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 15.

కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ మండల అధ్యక్షులు ఎజాజ్ ఖాన్ నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ..... బాన్స్వాడ నియోజకవర్గంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వర్షలు లేకపోవడంతో రైతులు నాట్లు వేసి ఉన్నారన్నారు.గత 30 సంవత్సరములు నుండి రైతుల పక్షపాతి పోచారం శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. వ్యవసాయం పై ఆయనకు అన్ని రకాల నియోజకవర్గ రైతులకు సలహాలు సూచనలను ఇచ్చే మహా గొప్ప నాయకుడు ఆయన అని గుర్తు చేశారు. వ్యవసాయం పై అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నిజం సాగర్ కాల్వ నీటిని వదలాలని అధికారులతో మాట్లాడి నివేదిక రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేయాలని సూచించారు. రైతులకు ఎట్లా కాపాడుకోవాలని రైతులకు పంటలను పండించే విధంగా పలు సూచనలను చేస్తూ అధికారులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రైతులకు పలు సూచనలు చేయాలని ఆయన ఆదేశించారు. ప్రతిపక్ష నాయకులు ధర్నా చేయడం సిగ్గుచేటని ఎద్దేవ చేశారు. బాన్సువాడలో వ్యవసాయంపై పోచారం శ్రీనివాస్ రెడ్డికి పూర్తి అవగాహన ఉన్నదన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు పట్టించుకోవద్దని, రైతుల సంక్షేమాన్ని పూర్తి రక్షణకై పోచారం శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలియజేశారు. వర్షం లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని రైతుల పట్ల నిజాంసాగర్ కాలువ నీళ్లు వదలడానికి కూడా



సిద్ధంగా ఉన్నామని రైతులు ఆందోళన చెందవద్దని తెలియజేశారు ఇవాళ రేపు గవర్నమెంట్ కు నివేదిక ఇక్కడ నుంచి పంపడం జరుగుతుందని అన్నారు భూగర్భ జలాలు ఎండిపోకుండా ముందే బోరు బంద్ కాకముందు వర్షాలు పడాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నాను రైతుల యొక్క బాధలు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డికి తెలుసు అని తెలియజేశారు. రైతులకు చరవాణి ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారని అన్నారు నిజాంసాగర్ నీళ్లు వదులుకొని తరాలవారీగా వాడుకుందామని నాయకులు తెలియజేశారు అన్ని రకాల పంటల గురించి తెలిసిన ఘనత పోచారం శ్రీనివాస్ రెడ్డి కి ఉన్నదన్నారు. ఆగస్టు ఒకటి నుండి నిజం సాగర్ కాలువ నీళ్లు విడుదల జరుగుతుందని తెలియజేశారు నియోజకవర్గంలో పెద్దలు సలహా సూచనలు ఇవ్వడంలో రాష్ట్రంలోని బాన్సువాడ నంబర్ గా ఉంటుందని అన్నారు మేమందరం కూడా రైతులమే అని ఆందోళన చెందొద్దని చెప్పారు రైతుల కోటగిరి స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గం లో పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సుడలో లక్ష్మి పుత్రుడిగా ఉన్నారని తెలియజేశారు రైతుల సంక్షేమ ల గురించి కూడా ఆయనకు తెలుసు అని చెప్పారు రైతులకు ఎప్పుడు నీళ్లు వదలలో పోచారం శ్రీనివాస్ రెడ్డికి తెలుసు అని చెప్పారు బాన్స్వాడ నియోజకవర్గంలో రైతుల యొక్క కష్టాసుఖాల గురించి బాగా తెలుసు అని కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు మాజీ జెడ్పీటీసీలు శంకర్ పటేల్ పుప్పాల శంకర్ మాజీ ఎంపీపీ గంధపు పవన్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ వివిధ గ్రామాల సర్పంచులు వివిధ సంఘాల అధ్యక్షులు పార్టీ ప్రధాన కార్యదర్శులు నియోజకవర్గ వివిధ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూముల ఆక్రమణలు అడ్డుకోవాలి

-కబ్జా భూములను స్వాధీనం చేసుకోవాలి: సీపీఐ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 15:

కుత్బుల్లాపూర్ మండల పరిధిలో ప్రభుత్వ, దేవాదాయ శాఖ భూములపై జరుగుతున్న ఆక్రమణలను అరికట్టి, హైకోర్టు ఆదేశాలను వెంటనే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు. కుత్బుల్లాపూర్ మండల పరిధిలో ప్రభుత్వ భూములు, దేవాదాయ శాఖకు చెందిన స్థలాలు, ప్రజాప్రయోజనాల కోసం కేటాయించిన భూములు కబ్జాలకు గురవుతున్నాయని, వాటిని వెంటనే స్వాధీనం చేసుకుని ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల రెవెన్యూ అధికారి బైరెడ్డి రాజేష్ను సీపీఐ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ, జగద్గిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన సర్వే



నంబర్ 348/1 భూమిని స్వాధీనం చేసుకోవాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అధికారులు తక్షణమే అమలు చేయాలని కోరారు. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ చర్యలు ఆలస్యం కావడం వల్ల ఆక్రమణలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే గాజులరామారంలో ఉన్న స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్కు చెందిన భూములు ఆర్టీసీ, పోలీస్ అకాడమీ అవసరాల కోసం కేటాయించామని చెబుతున్నప్పటికీ, కొందరు ఆక్రమణదారులు వాటిని పేద ప్రజలకు లక్షల రూపాయలకు విక్రయిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకుని అమాయక ప్రజలు మోసపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేట్ బషీర్బాగ్లోని సర్వే నంబర్--5లో జరుగుతున్న ఆక్రమణలపై కూడా అధికారులు వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. పేదలకు నివాస స్థలాలు కల్పించేందుకు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేస్తే వాటిని ప్రభుత్వం, అధికారులు తొలగిస్తారని, కానీ ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమంగా విక్రయిస్తున్న వారిపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ ద్వంద్వ వైఖరి కారణంగా పేద ప్రజలే నష్టపోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర సీపీఐ నిర్ణయం మేరకు ఇళ్ళ లేని, ఇంటి స్థలాలు లేని పేదలను సమీకరించి సెప్టెంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా భూ పోరాటాన్ని చేపడతామని ఉమా మహేష్ ప్రకటించారు. పేదలకు ఇంటి స్థలాలు కేటాయించే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్, కార్యవర్గ సభ్యులు నర్సింహారెడ్డి, కనకయ్య, కృష్ణ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మిథిలా నగర్‌లో రూ.40 లక్షలతో రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 15:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మిథిలా నగర్లో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్ల అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మిథిలా నగర్లో ఎంతోకాలంగా స్థానికులు ఎదురుచూస్తున్న రోడ్ల అభివృద్ధి పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. సీఎంపీ నిధుల నుంచి రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ పనుల్లో రోడ్ నెం.8 (వాటర్ ట్యాంక్ ఎదురుగా), రోడ్ నెం.14 (నారాయణ స్కూల్ ఎదురుగా) రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. ఈ పనులు పూర్తయితే మిథిలా నగర్, ఆర్కే టౌన్షిప్, శిల్పా లేఅవుట్ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రోడ్లు,



డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పన ద్వారా ప్రతి కాలనీని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నిధులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో, కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక కృషి ఫలితంగా మంజూరైనట్లు స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం అధ్యక్షుడు సిద్దనొళ్ల సంజీవ్ రెడ్డి, బహదురుపల్లి అధ్యక్షుడు మైసిగారి శ్రీనివాస్, మిథిలా నగర్ కల్చరల్ అసోసియేషన్ (ఎంసీఏ) సభ్యులు కృష్ణారెడ్డి, ప్రవీణ్ జద్దూ, జనార్ధన్ రెడ్డి, శివాజీ, భీమేష్, ధనుంజయ్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్తో పాటు విజయ్ రెడ్డి, నాగరాజు, సురేష్, సాత్విక్, దిలీప్, తిరుమల, రాజశేఖర్, వెంకటేశ్వర్లు రెడ్డి, సందీప్, సతీష్, గోనా రెడ్డి, సంతోష్, సుబ్బు, సురేంద్ర, వెంకట్ రావు, ఆర్కే టౌన్షిప్, మిథిలా నగర్, శిల్పా లేఅవుట్ ప్రాంతాల నివాసితులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సమీక్ష

-ప్రభుత్వ పథకాలను లక్ష్యాలకు అనుగుణంగా సకాలంలో పూర్తి చేయాలి -- జిల్లా కలెక్టర్




కామారెడ్డి ,జులై 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారంజిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సమీక్షలో చర్చించిన ప్రధాన అంశాలు సర్-- సమగ్ర ఇంటింటి సర్వే గ్రామీణ మండలాల్లో సర్వే ప్రక్రియ ఆశించిన మేరకు కొనసాగుతుందని, పట్టణ ప్రాంతాలలో ప్రతి అను వేగవంతం చేయాలని సూచించారు. కామారెడ్డి మున్సిపాలిటీలో సర్వేను వేగవంతం చేసి ఎన్యుమరేషన్ ఫారాలను త్వరగా డిజిటలైజేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 1200 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో రేషనలైజేషన్ చేపట్టి కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఒక కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ సిఫారసులను 20వ తేదీ లోపు కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలని ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలకు ఆదేశించారు.భూ భారతి భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కి వచ్చే భూ సమస్యలను వెలువెంటనే పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు తహసీల్దార్ మరియు కార్యాలయాలు తహసీల్దార్ ఎస్ ఆర్ ఓ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన భూములను గుర్తించి, కేటాయింపును త్వరగా పూర్తి చేయాలని సూచించారు. షాదీ ముబారక్ ఌ కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను పరిశీలించి, లబ్ధిదారులకు నిధులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సింగూర్ కాంటింజెన్సీ తాగునీటి పనులు సింగూర్ ప్రాజెక్టుపై ఆధారపడ్డ 14 మండలాలు, రెండు మున్సిపాలిటీలలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున నీటి పరిరక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఎంపీడీవోలు, పీడీ డీఆర్డీవో మరియు సంబంధిత అధికారులు నీటి సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను వెంటనే ప్రారంభించి పనులను గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం గుడిసెల గ్రౌండింగ్ను వేగవంతం చేయాలి. గృహ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలి.డెమో ఆథెంటికేషన్ వంటి సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి.ఉపాధి హామీ పథకం ద్వారా గరిష్ఠంగా వ్యక్తి పనిదినాలు కల్పించాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వ ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

-ముథోల్ ఎస్సై బిట్ల పెర్సిస్



ముథోల్:15జూలై(తెలంగాణ పత్రిక)

వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే కఠిన చర్యలు తప్పవని ముథోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ చెప్పారు. బుధవారం విఠోలి గోదాం వద్ద వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులకు బ్రీతింగ్ అనలైజర్ పరీక్షలు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని కోరారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంబడి ఉంచుకోవాలన్నారు. పరిమితికి మించి ఆటో లో ప్రయాణికులను తీసుకెళ్లరాదని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు.ఈ వానాల తనిఖీల్లో కానిస్టేబుల్ శివాజీ,రాజేందర్ ఉన్నారు.

## ఉపాధ్యాయులు ఆధునిక సమాజానికి అనుగుణంగా తమను తాము నవీకరించుకోవాలి

-జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల జూలై 15 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

ఉపాధ్యాయులు ఇప్పుడు వస్తున్న నూతన పోకడలను అందిపుచ్చుకొని ఆధునిక సమాజానికి అనుగుణంగా తమను తాము నవీకరించుకోవాలి అని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఈరోజు స్థానిక ఓల్డ్ హైస్కూల్లో గత మూడు రోజులుగా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ టీచర్స్ ట్రైనింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులు కృత్రిమ మేధను ఉపయోగించేలా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ప్రతి వారు వారి వృత్తిలో వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటారని, ఉపాధ్యాయులు కూడా మెరుగుపరుచుకుంటేనే బోధన సులువుతుందని ఆన్నారు,దానికి వారి వైద్య వృత్తిని ఉదాహరణగా చెప్పారు తమను తాము నిరంతరం నైపుణ్యాలను పెంచుకుంటేనే వైద్య రంగంలో రానిస్తామని అలాగే ఉపాధ్యాయులు కూడా నిరంతరం ఈ శిక్షణ కార్యక్రమాల ద్వారా బోధన మెలకువలను మెరుపరచుకోవాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న బడుగు బలహీన వర్గాల పిల్లలకు మంచి విద్యను అందించి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఓటమికి నిరాశపడకుండా ఉండేలా విద్యార్థులలో ఉపాధ్యాయులు ఆత్మ స్థైర్యాన్ని నింపాలని ,తాను పదవ తరగతిలో ఫెయిల్ అయినా కూడా తర్వాత పెద్ద డాక్టర్ ను కాగలిగానని తెలిపారు గత ఎస్ఎస్సి ఫలితాలు జిల్లా నాలుగవ స్థానం రావడం మరియు ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్నందుకు ఉపాధ్యాయులను అభినందించారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు పాఠశాలలోనే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము,మండల విద్యాధికారి చంద్రకళ,అకాడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్,పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు,రిసోర్సెస్ పర్సన్స్ పరమేశ్వర్,జగదీశ్వర్,రాజకుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నవజాత శిశువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

-గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలి
-బాలింతలకు నవజాత శిశువుల సంరక్షణపై అవగాహన కల్పించాలి
-నార్మల్ డెలివరీలు అయ్యేలా ప్రోత్సహించాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 15, తెలంగాణ పత్రిక



నవజాత శిశువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సంకల్ప్ లో భాగంగా నవజాత శిశువుల మరణాల నివారణ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల గైనకాలజిస్టులు, చిన్న పిల్లల వైద్య నిపుణులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గత మూడు నెలల్లో నవజాత శిశువుల మరణాలు, కారణాలపై సుదీర్ఘ సమీక్ష చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ఎస్ఎన్ సీ యూలో సేవలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. నవ జాత శిశువుల మరణాల శాతం జాతీయ సగటు కంటే తక్కువగా ఉందని తెలిపారు. జిల్లాలో మరణాలు సున్న శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులకు క్రమం తప్పకుండా అన్ని ఆరోగ్య పరీక్షలు చేయాలని ఆదేశించారు. బీపీ, షుగర్, రక్త పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయాలని సూచించారు.అందరి వైద్య పరీక్షల వివరాలు భద్రపర్చాలని స్పష్టం చేశారు. గర్భిణులతో అవసరమైన వ్యాయామం. యోగా ఆసనాలు వేయించాలని, నార్మల్ డెలివరీ తో లాభాలు తెలియజేస్తూ ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు ఎక్కువ సంఖ్యలో అయ్యేలా చూడాలని ఆదేశించారు. హై రిస్క్ గర్భిణులకు మాత్రమే సీ సెక్షన్ ఆపరేషన్లు చేయాలని స్పష్టం చేశారు. బాలింతలు అప్పుడే పుట్టిన పిల్లలకు పాలు ఇవ్వడం, ఇతర జాగ్రత్తలపై వైద్యులు, సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే పుట్టిన బిడ్డను మొదటి గంటలోగా తల్లి వద్దకు చేర్చాలని తెలిపారు. నెలలు నిండని, తక్కువ బరువుతో పుట్టిన నవ జాత శిశువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, డీ సీ హెచ్ ఎస్ రవీందర్, మెడికల్ ఆఫీసర్లు, గైనకాలజిస్ట్, పిల్లల వైద్య నిపుణులు, ఐఎంఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో బయటపడ్డ మరో బంగారు గని..
# రామగిరి గోల్డ్ మైన్స్ పునరుద్ధరణకు సర్కార్ సన్నద్ధం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ స్వరాంధ్రగా మారుతోంది. మరో బంగారు గని వెలుగులోకి వచ్చింది. రాయలసీమ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద స్వర్ణ హబ్‌గా మార్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇప్పటికే కర్నూలు జిల్లా జొన్నగిరిలో భారతదేశపు మొట్టమొదటి భారీ ప్రైవేట్ బంగారు గనిలో ఉత్పత్తి ప్రారంభమైంది. తాజాగా చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో బంగారు నిక్షేపాల అన్వేషణ, వేలం ప్రక్రియ వేగవంతం చేసింది.ఆంధ్రప్రదేశ్ స్వరాంధ్రగా మారుతోంది. మరో బంగారు గని వెలుగులోకి వచ్చింది. రాయలసీమ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద స్వర్ణ హబ్‌గా మార్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇప్పటికే కర్నూలు జిల్లా జొన్నగిరిలో భారతదేశపు మొట్టమొదటి భారీ ప్రైవేట్ బంగారు గనిలో ఉత్పత్తి ప్రారంభమైంది. తాజాగా చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో బంగారు నిక్షేపాల అన్వేషణ, వేలం ప్రక్రియ వేగవంతం చేసిందిఈ



క్రమంలోనే శ్రీ సత్యసాయి జిల్లాలోని చారిత్రాత్మక రామగిరి గోల్డ్ మైన్స్ (బంగారు గనులు) పునఃప్రారంభానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి బుధవారం రామగిరి గోల్డ్ మైన్స్ పరిధిలోని ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కర్నూలు జిల్లా స్వర్ణగిరి తరహాలోనే రామగిరి గోల్డ్ మైన్స్‌ను కూడా అత్యాధునిక సాంకేతికతతో త్వరలోనే తిరిగి ప్రారంభిస్తామని మంత్రి ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు. గనుల పరిశీలన అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన ఖనిజ సంపద ఉందని, వాటిని సద్వినియోగం చేసుకొని రాష్ట్రానికి ఆదాయం తేవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. "కర్నూలు జిల్లా జొన్నగిరి మైనింగ్‌లో ఒక టన్ను మట్టిని ప్రాసెస్ చేస్తే ఒక గ్రాము బంగారం వస్తోంది. కానీ శాస్త్రవేత్తల అంచనా ప్రకారం రామగిరి గోల్డ్ మైన్స్‌లో టన్ను మట్టికి ఏకంగా 4 గ్రాముల బంగారం లభించే అవకాశం ఉంది. 416 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ గనులపై ఇప్పటికే సర్వేలు పూర్తయ్యాయి. త్వరలోనే అంతర్జాతీయ ప్రమాణాలతో టెండర్లు పిలిచి మైనింగ్ పనులు ప్రారంభిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లా చిగురుగుంటతో పాటు రాష్ట్రంలో మరో మూడు ప్రాంతాల్లో బంగారు నిక్షేపాలను గుర్తించినట్లు ఆయన వెల్లడించారు.

# పల్లెల అభివృద్ధినే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
-మధిర, ఎర్రుపాలెం మండలాల్లో రూ.60 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు

మధిర, తెలంగాణ పత్రిక; జులై 15:

గ్రామాల అభివృద్ధినే లక్ష్యంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల రాకపోకల ఇబ్బందులను శాశ్వతంగా తొలగించే లక్ష్యంతో, మధిర మరియు ఎర్రుపాలెం మండలాల్లో ఎంపీ లాడ్స్ నిధులు రూ. 60 లక్షలతో నూతనంగా నిర్మించిన మొత్తం 14 సీసీ రోడ్లను ప్రారంభించారు. మధిర మండలం మాటూరు గ్రామం నుండి ప్రారంభమైన ఈ పర్యటన, ఎర్రుపాలెం మండలంలోని రామన్నపాలెం, ఇనగాలి, తక్కెళ్లపాడు,బనిగండ్లపాడు, మీనవోలు, ఎర్రుపాలెం మండల కేంద్రం మరియు రేమిడిచర్ల



గ్రామాల్లో కొనసాగింది. వివిధ గ్రామాల్లో సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలకు ఎంపీ శ్రీకారం చుట్టారు. తక్కెళ్ళపాడు గ్రామంలో ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.?ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నానన్నారు. నేడు ప్రారంభించిన ఈ రోడ్లు గ్రామాల్లోని ప్రజల రాకపోకలకు ఇబ్బందులను తొలగిస్తాయని చెప్పారు.ఎంపీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తన పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ కోటా రాంబాబు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మాజీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి, అంకిరెడ్డి, సర్పంచులు ముక్కరి రామకృష్ణారెడ్డి, కూరపాటి రమేష్, అప్పారావు, నండ్రు అశ్విని, బలుసుపాటి జయరావు, కొత్తపల్లి ప్రశాంత్, పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో నయా జోష్..
# రిజిస్ట్రేషన్ల జోరు.. కొత్త వెంచర్ల హవా!

యాదాద్రి భువనగిరి, వికారాబాద్ తదితర ప్రాంతాల్లో భూములపై డిమాండ్ పెరుగుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మౌలిక సదుపాయాలే ప్రధాన బలం. హైదరాబాద్ అభివృద్ధిలో రవాణా మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.మెట్రో రైలు రెండో దశ విస్తరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వస్తున్నాయి.

**రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టు వేగం పుంజుకుంటోంది.**

రోడ్ల విస్తరణ, ఫ్లైఓవర్లు, మల్టీ లెవెల్ జంక్షన్లు నగర ప్రయాణాన్ని సులభతరం చేస్తున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులు దీర్ఘకాలిక పట్టణాభివృద్ధికి దోహదం చేయనున్నాయని అధికారులు చెబుతున్నారు.

**ప్రభుత్వ నిర్ణయాలతో పెరుగుతున్న పెట్టుబడుల విశ్వాసం**

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఆస్తుల మార్కెట్ విలువలను సవరించడం, రిజిస్ట్రేషన్ విలువల్లో మార్పులు తీసుకురావడం, నిర్మాణ అనుమతుల కోసం దీబఅశ్రీఅచీశీఎ వంటి డిజిటల్ వ్యవస్థలను అందుబాటులోకి తేవడం వంటి చర్యలు రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత పారదర్శకంగా మార్చే దిశగా ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతు న్నారు.

**ప్రపంచ కంపెనీలకు హైదరాబాద్ హబ్**

హైదరాబాద్ ఐటీ, ఫార్మా రంగాలతో పాటు డేటా సెంటర్లకు కూడా ప్రధాన కేంద్రంగా మారుతోంది. అమెజాన్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ వంటి భారీ పెట్టుబడులు నగరంలో ఉద్యోగ అవకాశాలు, కమర్షియల్ స్పేస్, నివాస అవసరాలను మరింత పెంచనున్నాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి చెబుతున్నారు.

**ప్రభుత్వ నిర్ణయాలతో పెరుగుతున్న పెట్టుబడుల విశ్వాసం**




ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఆస్తుల మార్కెట్ విలువలను సవరించడం, రిజిస్ట్రేషన్ విలువల్లో మార్పులు తీసుకురావడం, నిర్మాణ అనుమతుల కోసం దీబఅశ్రీఅచీశీఎ వంటి డిజిటల్ వ్యవస్థలను అందుబాటులోకి తేవడం వంటి చర్యలు రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత పారదర్శకంగా మార్చే దిశగా ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**ప్రపంచ కంపెనీలకు హైదరాబాద్ హబ్**

హైదరాబాద్ ఐటీ, ఫార్మా రంగాలతో పాటు డేటా సెంటర్లకు కూడా ప్రధాన కేంద్రంగా మారుతోంది. అమెజాన్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ వంటి భారీ పెట్టుబడులు నగరంలో ఉద్యోగ అవకాశాలు, కమర్షియల్ స్పేస్, నివాస అవసరాలను మరింత పెంచనున్నాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి

**అందుబాటు ధరలే మరో ప్లస్**

బెంగళూరు, ముంబై, గురుగ్రామ్ వంటి నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో మెరుగైన మౌలిక సదుపాయాలతో కూడిన ఇళ్ల ధరలు ఇంకా పోటీ స్థాయిలో ఉండటం కొనుగోలుదారులకు అనుకూల అంశంగా మారింది. అదే సమయంలో మంచి అద్దె ఆదాయం, దీర్ఘకాలిక విలువ పెరుగుదల అవకాశాలు పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

**నిపుణుల అభిప్రాయం**

రియల్ ఎస్టేట్ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఉద్యోగాల సృష్టి, ఐటీ రంగ విస్తరణ, డేటా సెంటర్లు, మెరుగైన కనెక్టివిటీ, ప్రభుత్వ మౌలిక సదుపాయాల పెట్టుబడులు కలిపి హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌కు దీర్ఘకాలిక బలాన్ని ఇస్తున్నాయి. అయితే కొనుగోలు చేసే ముందు నమోదు, ఎవీణూ లేదా సంబంధిత అనుమతులు, చట్టపరమైన పత్రాలు, అభివృద్ధి పురోగతి వంటి అంశాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచిస్తున్నారు. గత దశాబ్దంలో ఐటీ రాజధానిగా ఎదిగిన హైదరాబాద్, ఇప్పుడు మౌలిక సదుపాయాలు, డిజిటల్ పెట్టుబడులు, ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు, నగర విస్తరణతో దేశంలోని అత్యంత ఆశాజనక రియల్ ఎస్టేట్ గమ్యస్థానాల్లో ఒకటిగా నిలుస్తోంది. మార్కెట్‌లో తాత్కాలిక మార్పులు సహజమే అయినప్పటికీ, దీర్ఘకాలిక దృష్టితో చూస్తే హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం పెట్టుబడిదారులకు, గృహ కొనుగోలుదారులకు విశేష అవకాశాలను అందించే నగరంగా కొనసాగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143